

దయేరియాపై ఆందోళన వద్దు..
వైసీపీ శవ రాజకీయాలు చేస్తోంది


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య    సంచలన దినపత్రిక





మధు పార్క్ అపార్ట్‌మెంట్
బఫర్ జోన్‌లో ఉంది


ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్  సంపుటి : 04  సంచిక : 04  ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య  పేజిలు : 08  శుక్రవారం 27-02-2026  సెల్ : 9440912389, 9490315559  వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## లడ్డూ కల్తీపై చర్చ జరగాలంటే
# ఎందుకు పారిపోయారు?

**నిజాలు బయటపడతాయనే పారిపోయారా?**

తెలంగాణ సీఎంతో చంద్రబాబు లాలూచీ పడ్డారు

తిరుమల లడ్డూ అంశంపై ఎప్పుడైనా చర్చకు సిద్ధమని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.

లడ్డూపై చర్చ చేపట్టాక ప్రభుత్వం స్టేట్ మెంట్ ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు.

నెయ్యిలో జంతుకొవ్వు కలిసిందని అబద్ధాలు చెప్పారని, దేవ దేవుడు మిమ్మల్ని క్షమించరని మండిపడ్డారు.



తిరుమల లడ్డూ అంశంపై ఎప్పుడైనా చర్చకు సిద్ధమని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. శాసనమండలి ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ.. లడ్డూపై చర్చ చేపట్టాక ప్రభుత్వం స్టేట్ మెంట్ ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు.నెయ్యిలో జంతుకొవ్వు కలిసిందని అబద్ధాలు చెప్పారని, మిగతా 2లో

## రాయలసీమకు ఎవరు
# ద్రోహం చేశారో అందరికీ తెలుసు

**జగన్ చేతకానితనం వల్లే సీమ లిఫ్ట్ ఆగింది: టీడీపీ మంత్రుల ధ్వజం**

రాయలసీమ ఎత్తిపోతల పథకంపై శాసనమండలిలో తీవ్ర వాగ్వాదం

వైసీపీ హయాంలోనే పనులు ఆగిపోయాయని మంత్రులు నిమ్మల, పయ్యావుల వెల్లడి

సీమకు ఐదేళ్లలో జగన్ చేసిందేమీ లేదని, ఆయనో రాయలసీమ ద్రోహి అని విమర్శ

తమ ప్రభుత్వ హయాంలో సీమ ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించామన్న మంత్రులు

ఎన్జీటీ ఆదేశాలను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని తీవ్ర ఆరోపణలు




రాయలసీమకు ఎవరు ద్రోహం చేశారో అందరికీ తెలుసన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు. గురువారం శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ.. రాయలసీమను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం మిగతా 2లో

## కల్తీ పాల బాధితులను పరామర్శించిన మంత్రి దుర్గేష్



- ప్రత్యేక ఔషధం..
- కఠిన చర్యలకు ఆదేశం..
- రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటనపై ఏపీ ప్రభుత్వం వేగంగా స్పందించింది.
- బాధితులను కాపాడేందుకు 'ఫోబి ఫిజల్' అనే ప్రత్యేక ఔషధాన్ని అత్యవసరంగా తెప్పించింది.

రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటనపై ఏపీ ప్రభుత్వం వేగంగా స్పందించింది. బాధితులను కాపాడేందుకు 'ఫోబి ఫిజల్' అనే ప్రత్యేక ఔషధాన్ని అత్యవసరంగా తెప్పించింది. మిగతా 2లో

## వాళ్లు 420 కాబట్టే
# 320 నెయ్యి కొన్నారు

**రాయలసీమ ఎత్తిపోతల పథకంపై చర్చ సందర్భంగా సభలో గందరగోళం**
**చర్చ అనంతరం మరో ప్రశ్నపై మాట్లాడేందుకు సిద్ధమైన సోము వీర్రాజు**
**వీర్రాజుపై దాడికి యత్నించిన వైసీపీ సభ్యులు**
**ఏపీ శాసన మండలిలో టెన్షన్ వాతావరణం నెలకొంది. బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజుపైకి వైసీపీ సభ్యులు ఇజ్రాయెల్, విక్రాంత్, రమేశ్ యాదవ్ దూసుకెళ్లారు.**
**రాయలసీమ ఎత్తిపోతల పథకంపై మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం పూర్తయిన తర్వాత చర్చకు వైసీపీ సభ్యులు పట్టుబట్టారు.**



ఏపీ శాసన మండలిలో టెన్షన్ వాతావరణం నెలకొంది. బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజుపైకి వైసీపీ సభ్యులు ఇజ్రాయెల్, విక్రాంత్, రమేశ్ యాదవ్ దూసుకెళ్లారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై మంత్రి నిమ్మల రామానాయుడు మిగతా 2లో

## పోలవరం-నల్లమల సాగర్‌కు తెలంగాణోళ్లు
# అభ్యంతరం చెప్పొద్దు

**వెలిగొండకు 14 వారాల డెడ్‌లైన్..**

**ఈ అవకాశం మళ్లీ రాదు..**

**అప్పుడు హామీ ఇచ్చా.. ఇప్పుడు పూర్తి చేస్తా**

**పోలవరం-నల్లమల సాగర్‌తో ఎవరికీ నష్టం లేదు..**

**అప్పుడే ఏపీలో నీటి సమస్య అన్నది లేకుండా పోతుంది**

గంగ-కావేరి నదుల అనుసంధానం తన చిరకాల కోరిక అని సీఎం చంద్రబాబు అన్నారు.

తన హయాంలో రెండోసారి పుష్కరాలు జరగబోతున్నాయని అన్నారు.

అందుకోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

నదుల అనుసంధానం కోసం తాము ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు.

వంశధార నుంచి పెన్నా వరకు అనుసంధానం జరగాలని, అప్పుడే ఏపీలో నీటి సమస్య అన్నది లేకుండా పోతుందని అన్నారు.

నదులను అనుసంధానం చేసిన తెలుగు తల్లికి జలహారతి ఇస్తామని పేర్కొన్నారు.

ఇప్పటివరకు ఇరిగేషన్ ప్రాజెక్టులపై రూ. 20 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.

రాయలసీమ రాళ్లసీమగా మారకుండా దిశానిర్దేశం చేసిన వ్యక్తి ఒక్క ఎన్టీఆరేనని అన్నారు.

గాలేరు-నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభించారని గుర్తు చేశారు.

రాయలసీమకు నీళ్లు ఇచ్చిన తర్వాతే చెన్నైకి నీళ్లు తరలించారని పేర్కొన్నారు.




మళ్లీ ఇలాంటి అద్భుతమైన అవకాశం రాదని అన్నారు. 66 ప్రాజెక్టులు ఈ రోజుకీ నీటితో కళకళలాడుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

గంగ-కావేరి నదుల అనుసంధానం తన చిరకాల కోరిక అని సీఎం చంద్రబాబు అన్నారు.అసెంబ్లీలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తన హయాంలో రెండోసారి పుష్కరాలు మిగతా 2లో

## వయనాడ్‌లో 100 ఇళ్లు... శంకుస్థాపన వేళ సరదా అంశం పంచుకున్న రాహుల్ గాంధీ



- వయనాడ్ కొండచరియల బాధితులకు 100 ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన
- భూమిపూజ చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్, వయనాడ్ ఎంపీ ప్రియాంక
- వయనాడ్ ప్రజల కుటుంబంలో ఒకరినయ్యానని చెప్పిన ప్రియాంక గాంధీ

కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన కారణంగా మిగతా 2లో

# చెత్త పాలకుల చేతుల్లో అణ్వాయుధాలా?

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ.. అమెరికా-ఇరాన్ మధ్య మాటల యుద్ధం ముదిరింది.

ఒకవైపు యుద్ధనౌకలను మోహరిస్తూ టెహ్రాన్‌పై ఒత్తిడి పెంచుతున్న అగ్రరాజ్యం..మరోవైపు దౌత్యపరమైన హెచ్చరికలతో ఇరాన్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది.



పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ.. అమెరికా-ఇరాన్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. ఒకవైపు యుద్ధనౌకలను మోహరిస్తూ టెహ్రాన్‌పై మిగతా 2లో

# భారత కేంద్ర బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేసిన ఇరాన్

భారత వ్యూహాత్మక ప్రయోజనాలకు అత్యంత కీలకమైన ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు ప్రాజెక్టు భవిష్యత్తుపై సందేహాలు మొదలయ్యాయి.



భారత వ్యూహాత్మక ప్రయోజనాలకు అత్యంత కీలకమైన ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు ప్రాజెక్టు భవిష్యత్తుపై సందేహాలు మొదలయ్యాయి. కేంద్ర బడ్జెట్ 2026-27లో ఈ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపును సున్నాకు తగ్గించడంపై మిగతా 2లో

## తమ్ముడూ.. నువ్వు లేవని, ఇక రావని అంటే నమ్మడం కష్టంగా ఉంది



- గుండెపోటుతో తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నూతలపాటి నాగభూషణం మృతి
- మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి
- విజయవాడలో పార్టీ కార్యక్రమాలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్న వైనం మిగతా 2లో

## వివాహ వేడుకలో వైఎస్ జగన్..
# కొత్త జంటకు ఆశీర్వాదం

**వారిద్దరికీ వివాహ శుభాకాంక్షలు తెలిపారు.**

**వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో ఉన్నారు.**

**'ఎవరూ అధైర్య పడొద్దు.. మంచి రోజులు వస్తాయి..**

**సమస్యలు శాశ్వతం కాదు.. వచ్చేది మన ప్రభుత్వమే..**

స్కిల్ డెవలప్‌మెంట్ మాజీ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత కొండూరు అజయ్ రెడ్డి (రైల్వే కోడూరు) కుమారుడి వివాహ వేడుకకు వైఎస్ జగన్ హాజరయ్యారు.

ఈ క్రమంలో వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు సిద్దు సుష్మా, ప్రతుల్య రెడ్డిలను వైఎస్ జగన్ ఆశీర్వదించారు.


ఇక, అంతకుముందు.. వైఎస్ జగన్ నెల్లూరుకు చేరుకున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హెలీప్యాడ్ వద్దకు చేరుకున్నారు.

తమ అభిమాన నాయకుడు వైఎస్ జగన్‌కు ఘన స్వాగతం పలికారు.

దీంతో, భారీ జనసందోహానికి అభివాదం చేస్తూ వైఎస్ జగన్ ముందుకు సాగారు.

పులివెందుల వేంపల్లె మండలం నందిపల్లిలోని నందీశ్వర ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ పాల్గొన్నారు.

సమస్యలు శాశ్వతం కాదు.. వచ్చేది మన ప్రభుత్వమే.. అప్పుడు అందరికీ మంచి జరుగుతుంద్ది అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు భరోసా కల్పించారు.



వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా స్కిల్ డెవలప్‌మెంట్ మాజీ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత కొండూరు అజయ్ రెడ్డి (రైల్వే కోడూరు) కుమారుడి వివాహ వేడుకకు వైఎస్ జగన్ హాజరయ్యారు. ఈ క్రమంలో వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో మిగతా 2లో

## ఏపీ బీజేపీ రాష్ట్ర భవన నిర్మాణ కమిటీ, 9 మోర్చాలకు రాష్ట్ర ఇంచార్జీల నియామకం



- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక నియామకాలు జరిగాయి.
- పార్టీ రాష్ట్ర నిర్మాణ కమిటీ సభ్యులను, బిజెపి అనుబంధ విభాగాలకు (మోర్చాలకు) ఇంచార్జీలను బిజెపి ఎపి చీఫ్ పివిఎన్ మాధవ్ నియామకాలు జరిపారు.
- బిజెపి రాష్ట్ర కార్యాలయం నుంచి మీడియా కు విడుదల చేశారు మిగతా 2లో

## చెత్త పాలకుల చేతుల్లో అణ్వాయుధాలా?

ఒత్తిడి పెంచుతున్న అగ్రరాజ్యం..మరోవైపు దౌత్యపరమైన హెచ్చరికలతో ఇరాన్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. తాజాగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మా సైనిక చర్యలను సీరియస్‌గా తీసుకోండంటూ ఇరాన్‌కు సూచించగా.. ఈ హెచ్చరిక అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది.ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జేడీ వాన్స్ ఇరాన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. "చెత్త పాలకుల చేతుల్లో అణ్వాయుధాలు ఉండటం ప్రపంచానికే ప్రమాదం" అంటూ ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా చర్చలకు పిలుపును ఇవ్వడాన్ని తమ బలహీనతగా భావించవద్దని, సైనిక చర్యకు సంబంధించి తాము చేసే హెచ్చరికలను ఇరాన్ చాలా సీరియస్‌గా తీసుకోవాలని హెచ్చరించారు. ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దౌత్య మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నారని.. కానీ ఆయన వద్ద సైనిక పరమైన మరిన్ని ఎంపికలు సిద్ధంగా ఉన్నాయని వాన్స్ గుర్తు చేశారు. ఆ ఎంపికలను ప్రయోగించడానికి ట్రంప్ సుముఖంగా లేరని.. అయితే పరిస్థితి చేయి దాటితే ఏ చర్యకైనా వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు.

## భారత కేంద్ర బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేసిన ఇరాన్

ఇరాన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.హిందూ మహాసముద్రాన్ని మధ్య ఆసియాతో అనుసంధానించే ఈ "బంగారు ముఖద్వారం" విషయంలో భారత్ తీసుకున్న నిర్ణయం నిరాశపరిచిందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వ్యాఖ్యానించారు.గత బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టు కోసం మొదట రూ.100 కోట్లు కేటాయించి, ఆ తర్వాత సవరించిన అంచనాల్లో దాన్ని రూ.400 కోట్లకు పెంచిన కేంద్రం, ఈసారి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దౌత్య వర్గాల్లో చర్చనీయాంశమైంది. అయితే, ఈ ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. తాము నిధులు నిలిపివేయలేదని, 10 ఏళ్ల ఒప్పందంలో భాగంగా చెల్లించాల్సిన 120 మిలియన్ డాలర్ల మొత్తాన్ని ఇప్పటికే పూర్తిగా చెల్లించేశామని స్పష్టం చేసింది. అందువల్ల ప్రస్తుతానికి కొత్తగా నిధులు కేటాయించాల్సిన అవసరం లేదని వివరించింది.

## కల్తీ పాల బాధితులను పరామర్శించిన మంత్రి దుర్గేష్

ఈ ఘటనలో తీవ్ర అస్వస్థతకు గురై కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మంత్రి కందుల దుర్గేష్ నేడు పరామర్శించారు. బాధితుల కుటుంబసభ్యులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలను స్వయంగా పర్యవేక్షించారు.పరామర్శ అనంతరం మంత్రి దుర్గేష్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం కిమ్స్ ఆసుపత్రిలో 8మంది బాధితులు చికిత్స పొందుతున్నారని, వీరిలో నలుగురు బాధితులు ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉన్నారని తెలిపారు. వారి పరిస్థితి విషమంగా ఉందని మంత్రి వెల్లడించారు.బాధితులను కాపాడేందుకు 'ఫోబి ఫిజల్' అనే అత్యవసర మెడిసిన్‌ను ప్రభుత్వం ప్రత్యేకంగా తెప్పించిందని మంత్రి చెప్పారు. ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవిరాజు ఆధ్వర్యంలో ఈ ఇంజక్షన్లను బాధితులకు ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చికిత్స సత్ఫలితాలను ఇస్తోందని, ఇప్పటికే కొంతమందిలో యూరిన్ అవుట్‌పుట్ ప్రారంభమవ్వడం సానుకూల పరిణామమని మంత్రి చెప్పారు.

## వయనాడ్‌లో 100 ఇళ్లు... శంకుస్థాపన వేళ సరదా అంశం పంచుకున్న రాహుల్ గాంధీ

సర్వం కోల్పోయిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కలిసి బాధితుల కోసం నిర్మించనున్న 100 ఇళ్ల నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. చురల్మల-ముండక్కాయ్ విపత్తు బాధితులకు ఈ ఇళ్లను నిర్మించనున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఈ విపత్తు వయనాడ్ ప్రజల ధైర్యాన్ని, మానవత్వాన్ని ప్రపంచానికి చూపిందన్నారు. "మీరు చాలా కోల్పోయారు, కానీ మీ ధైర్యాన్ని, మానవత్వాన్ని కోల్పోలేదు" అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన తన సోదరి ప్రియాంకతో ప్రయాణంలో జరిగిన ఓ సరదా సంఘటనను పంచుకున్నారు. "నేను మా సోదరితో సరదాగా ఏదో అన్నాను. అప్పటి నుంచి ఆమె నాతో మాట్లాడటం లేదు. ఇక్కడికి ఫ్లైట్‌లో వచ్చేంత వరకు ముభావంగానే ఉంది. కానీ వయనాడ్‌లో అడుగుపెట్టగానే ఆమె మారిపోయింది. మాకు వయనాడ్ అంటే అదే!" అని చెప్పడంతో సభలో నవ్వులు పూశాయి. ఈ ప్రాంతంతో తమకు రాజకీయాలకు అతీతమైన బంధం ఉందని ఆయన స్పష్టం చేశారు.

## ఏపీ బీజేపీ రాష్ట్ర భవన నిర్మాణ కమిటీ, 9 మోర్చాలకు రాష్ట్ర ఇంచార్జీల నియామకం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక నియామకాలు జరిగాయి. పార్టీ రాష్ట్ర నిర్మాణ కమిటీ సభ్యులను, బిజెపి అనుబంధ విభాగాలకు (మోర్చాలకు) ఇంచార్జీలను బిజెపి ఎపి చీఫ్ పివిఎన్ మాధవ్ నియామకాలు జరిపారు.

రాష్ట్ర భవన నిర్మాణ కమిటీ సభ్యులు:

రాష్ట్ర నిర్మాణ కమిటీలో కింది ఐదుగురు సభ్యులకు చోటు కల్పించారు:

శ్రీ రమేష్ విట్టా (కర్నూలు జిల్లా)

శ్రీ చిన్న సత్యనారాయణ గట్టి (కాకినాడ జిల్లా)

శ్రీరామకృష్ణారెడ్డి అంబటి (అనంతపురం జిల్లా)

శ్రీ శ్రీరామ్ బబ్బూరి (ఎన్టీఆర్ విజయవాడ జిల్లా)

శ్రీ సురేష్ బోచా (విశాఖపట్నం జిల్లా)

రాష్ట్ర మోర్చాల ఇంచార్జీలు:

పార్టీకి అనుబంధంగా ఉండే వివిధ మోర్చాల సమన్వయ బాధ్యతలను కింది వారికి అప్పగించారు:

యువమోర్చా: డాక్టర్ కె. అశోక్ రాజు

మహిళా మోర్చా: శ్రీ సురేందర్ రెడ్డి పుట్టేటి

ఓబీసీ మోర్చా: శ్రీ కాపు రామచంద్రారెడ్డి

ఎస్సీ మోర్చా: శ్రీమతి బొల్లిన నిర్మలా కిషోర్

ఎస్టీ మోర్చా: శ్రీ గారపాటి సీతారామాంజనేయ చౌదరి

కిసాన్ మోర్చా: శ్రీ కోలా ఆనంద్

మైనారిటీ మోర్చా: శ్రీ వేణుగోపాలం పై డిఈ నియామకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలను మరియు వివిధ సామాజిక వర్గాలతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఈ సందర్భంగా వారి కి సూచించారు.బిజెపి రాష్ట్ర కార్యాలయం నుంచి మీడియా కు విడుదల చేశారు

## తమ్ముడూ.. నువ్వు లేవని, ఇక రావని అంటే నమ్మడం కష్టంగా ఉంది

తెలుగుదేశం పార్టీలో విషాదం చోటుచేసుకుంది. ఆ పార్టీ యువజన విభాగమైన తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూతలపాటి నాగభూషణం గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు. యువ నాయకుడి అకాల మరణం పట్ల రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాగభూషణంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ లోకేశ్ భావోద్వేగానికి గురయ్యారు.ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో ఒక సంతాప సందేశాన్ని పోస్ట్ చేశారు. "తమ్ముడూ.. నువ్వు లేవని, ఇక రావని అంటే నమ్మడం కష్టంగా ఉంది. భూషణం అని పిలిస్తే.. ఈ అన్న ముందు వాలిపోయేవాడివి" అంటూ లోకేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడలో టీఎన్ఎస్ఎఫ్ కార్యక్రమాలను నాగభూషణం తన భుజాలపై వేసుకొని సమర్థంగా నిర్వహించారని, తెలుగు యువతకు ఆయన ఒక బలమని కొనియాడారు.ఇంతలోనే అనారోగ్యం నిన్ను కాటేసింది" అంటూ విచారం వ్యక్తం చేశారు. నాగభూషణం ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. నాగభూషణం మృతి పట్ల పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## డయేరియాపై ఆందోళన వద్దు.. వైసీపీ శవ రాజకీయాలు చేస్తోంది : కేంద్రమంత్రి

మూడురోజుల క్రితం శ్రీకాకుళంలో డయేరియా ప్రబలిన విషయం తెలిసిందే. తాగునీరు కలుషితం కావడంతో.. సుమారు 74 మంది ప్రజలు వాంతులు, విరేచనాలతో ఆస్పత్రుల పాలయ్యారు.గురువారం ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పర్యటించారు. అతిసార వ్యాధితో మరణించిన సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో తాగునీటి సరఫరాపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేతో సమావేశమై..పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. శ్రీకాకుళం ప్రాంతంలో డయేరియా కేసులు పెరగడంతో ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టిందని కేంద్రమంత్రి తెలిపారు. ప్రస్తుతం ఆస్పత్రుల్లో ఎమర్జెన్సీ ట్రీట్మెంట్ తీసుకుంటున్నవారు కూడా కోలుకుంటున్నారని పేర్కొన్నారు.

## మధు పార్క్ అపార్ట్‌మెంట్ బఫర్ జోన్‌లో ఉంది

మధు పార్క్ అపార్ట్‌మెంట్ బఫర్ జోన్‌లో ఉందని కాంగ్రెస్ నేత, మీడియా కమిటీ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.మూసీ సుందరీకరణ పనుల్లో భాగంగా నార్సింగి మధు పార్కు రిడ్జ్ అపార్ట్‌మెంట్ వాసులు ఇళ్లు ఖాళీ చేయాల్సిన పరిస్థితికి వచ్చింది. దీనిపై అపార్ట్‌మెంట్ వాసులు ఇళ్లు ఖాళీ చేయకపోవడంతో వివాదంగా మారి చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై సామ రామ్మోహన్ రెడ్డి గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. మధు పార్క్ అపార్ట్‌మెంట్‌పై అనవసర రాద్దాంతం చేస్తున్నారని అన్నారు. గాంధీ ప్రాజెక్టుకి, మధు పార్క్ అపార్ట్‌మెంట్‌కి సంబంధమే లేదని తేల్చి చెప్పారు. మధు పార్క్ అపార్ట్‌మెంట్ బఫర్ జోన్‌లో ఉందని, బఫర్ జోన్‌లో ఉంది కదా అని అపార్ట్‌మెంట్ వాసులపై మేము అధికారం చెలాయించట్లేదన్నారు.

## పోలవరం-నల్లమల సాగర్‌కు తెలంగాణోళ్లు అభ్యంతరం చెప్పొద్దు

జరగబోతున్నాయని అన్నారు. అందుకోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. నదుల అనుసంధానం కోసం తాము ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. వంశధార నుంచి పెన్నా వరకు అనుసంధానం జరగాలని, అప్పుడే ఏపీలో నీటి సమస్య అన్నది లేకుండా పోతుందని అన్నారు. నదులను అనుసంధానం చేసిన తెలుగు తల్లికి జలహారతి ఇస్తామని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఇరిగేషన్ ప్రాజెక్టులపై రూ. 20 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. రాయలసీమ రాళ్లసీమగా మారకుండా దిశానిర్దేశం చేసిన వ్యక్తి ఒక్క ఎన్టీఆరేనని అన్నారు. గాలేరు-నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభించారని గుర్తు చేశారు. రాయలసీమకు నీళ్లు ఇచ్చిన తర్వాతే చెన్నైకి నీళ్లు తరలించారని పేర్కొన్నారు. ఏపీలోని ప్రాజెక్టులన్నీ నాడు ఎన్డీయే, ఎన్టీఆర్ హయాంలోనే పూర్తయ్యాయని సీఎం చంద్రబాబు అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాజెక్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని సీఎం చంద్రబాబు అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు తానే శంకుస్థాపన చేశానని.. తానే పూర్తి చేయబోతున్నానని స్పష్టం చేశారు. జూలైలో వెలిగొండ ఫేజ్-1 నుంచి నీళ్లు రాబోతున్నాయని తెలిపారు. రూ. 2,500 కోట్ల పనులు పెండింగ్‌లో పెట్టి, "జాతికి అంకితం" అంటూ గత పాలకులు హడావుడి చేశారని సెటైర్లు వేశారు. పట్టిసీమతో నీళు తెచ్చి కృష్ణా డెల్టాకు అందించామన్నారు. అదేవిధంగా శ్రీశైలం నుంచి రాయలసీమకు నీళ్లు ఇచ్చామన్నారు. వెలిగొండకు 14 వారాల డెడ్‌లైన్ పెట్టామని, ఆ ప్రాజెక్టుపై ప్రతి వారం రిపోర్టు పరిశీలిస్తానని సీఎం తెలిపారు. ఉత్తరాంధ్రలో 11 ప్రాజెక్టులను ఈ టర్మ్‌లో పూర్తి చేస్తానని చెప్పారు.పోలవరం ప్రాజెక్టును పుష్కరాల కంటే ముందే ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

పోలవరం ప్రాజెక్టును ఎమ్మెల్యేలంతా పరిశీలించాలని సూచించారు. మళ్లీ ఇలాంటి అద్భుతమైన అవకాశం రాదని అన్నారు. 66 ప్రాజెక్టులు ఈ రోజుకీ నీటితో కళకళలాడుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు.వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తయిందని పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దొంగ మాటలు చెబుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.ప్రకాశం జిల్లా మార్కాపురం జిల్లా గంటావానిపల్లె లోవెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వెలిగొండ పనులు పూర్తి చేయకుండానే జగన్ రిబ్బన్ కటింగ్ చేశారని విమర్శించారు. మార్కాపురం వెనుకబడిన ప్రాంతమని, మాటలతో తమ తగ్గరకు రాలేదన్నారు. మార్కాపురాన్ని జిల్లా చేస్తానని మాట ఇచ్చానని, ఇప్పుడు చేసి చూపించామని చంద్రబాబు వ్యాఖ్యానించారు.మార్కాపురంతో పాటు మదనపల్లి, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేశానని చంద్రబాబు తెలిపారు. 1996 మార్చి 5న మార్కాపురానికి వచ్చానని, ఎటు చూసిన ఫ్లోరైడ్ నీళ్లు ఉన్నాయని, అప్పుడు తమకు శ్రీశైలం నీళ్లు కావాలని అడిగారని, కృష్ణా నీటిని తీసుకొస్తానని ఆ సమయంలో హామీ ఇచ్చానని చంద్రబాబు గుర్తు చేశారు. వెలిగొండకు శంకుస్థాపన చేశానని, పూర్తి చేసే అవకాశం కూడా ఇప్పుడు తనకే వచ్చిందని చెప్పారు. 2014 వరకు వెలిగొండ పనులు నత్తనడకన సాగాయని విమర్శించారు. 2014-19 మధ్య పనులు పరుగులు పెట్టించాయని వ్యాఖ్యానించారు. వెలిగొండను పూర్తి చేయడం వల్ల 4 లక్షల ఎకరాలను రైతులు సాగు చేస్తారని చంద్రబాబు స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదని సీఎం చంద్రబాబు అన్నారు.

సముద్రంలోకి వృధాగా వెళ్లే నీటినే తాము ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును గోదావరిపైనే కట్టారని, తాను ఏనాడూ అభ్యంతరం చెప్పలేదన్నారు. నల్లమల సాగర్‌తో తెలుగు రాష్ట్రాలకు లాభం తప్ప నష్టం లేనేలేదని అన్నారు. తాము కాళేశ్వరానికి అభ్యంతరం చెప్పలేదని.. తెలంగాణ వాళ్లు కూడా నల్లమల సాగర్‌కు అభ్యంతరం చెప్పవద్దని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని.. నీళ్లు ఉంటే అన్ని సమస్యలూ పరిష్కారం అవుతాయని అన్నారు. టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని నదుల అనుసంధానంపై ముందుకెళ్తామని సీఎం చంద్రబాబు అన్నారు. కమిషన్ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యావిధానంపైన ఎడ్యుకేషన్ పాలసీ ఫర్ తెలంగాణ పేరుతో ఉన్న నివేదికను సీఎంకు అందజేశారు. కాగా, జాతీయ విద్యా విధానం తరహాలోనే తెలంగాణలోనూ త్వరలోనే ప్రత్యేక విద్యా విధానం తీసుకురాబోతున్నామని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. విద్యా విధానం కోసం ఇప్పటికే ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించామని, త్వరలోనే ఆ పాలసీని అమలులోకి తీసుకొస్తామని చెప్పారు.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో సెప్టెంబరు 2024లో ప్రత్యేక తెలంగాణ విద్యా కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆకునూరి మురళి ఛైర్మన్‌గా ఏర్పాటైన ఈ కమిషన్ పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు నాణ్యత మెరుగుదల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల అభివృద్ధి వంటి అంశాలపై నివేదికలు సమర్పిస్తూ విద్యా సంస్కరణలకు కృషి చేస్తోంది.

## వివాహ వేడుకలో వైఎస్ జగన్.. కొత్త జంటకు ఆశీర్వాదం

జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు సిద్ధు సుష్మా, ప్రతుల్య రెడ్డిలను వైఎస్ జగన్ ఆశీర్వదించారు. వారిద్దరికీ వివాహ శుభాకాంక్షలు తెలిపారు.ఇక, అంతకుముందు.. వైఎస్ జగన్ నెల్లూరుకు చేరుకున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హెలీప్యాడ్ వద్దకు చేరుకున్నారు. తమ అభిమాన నాయకుడు వైఎస్ జగన్‌కు ఘన స్వాగతం పలికారు. దీంతో, భారీ జనసందోహానికి అభివాదం చేస్తూ వైఎస్ జగన్ ముందుకు సాగారు. పులివెందుల వేంపల్లె మండలం నందిపల్లిలోని నందీశ్వర ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, వేదపండితులు నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాల్లో సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొని, స్వామివారికి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనం స్వీకరించారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకలని, భక్తి మార్గం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరిస్తుందని తెలిపారు.నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డిని, కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. 'ఎవరూ అధైర్య పడొద్దు.. మంచి రోజులు వస్తాయి.. సమస్యలు శాశ్వతం కాదు.. వచ్చేది మన ప్రభుత్వమే.. అప్పుడు అందరికీ మంచి జరుగుతుంద్ణి అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు భరోసా కల్పించారు. టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. కష్టాలు ఎల్లకాలం ఉండవని, ప్రతి ఒక్కరూ పోరాట పంథాను ఎంచుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలోని భాకరాపురం క్యాంపు కార్యాలయంలో ఆయన వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులతో మమేకమయ్యారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ.. బాధలు, కష్టాలు, సమస్యలు వింటూ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని, అరాచక పాలన సాగిస్తోందని.. అకారణంగా దాడులు చేస్తోందని పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు వైఎస్ జగన్ వద్ద వాపోయారు. అందుకు ఆయన స్పందిస్తూ ఎవరూ అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం తీరు దారుణంగా ఉందని, హింసాత్మక రాజకీయాలకు పాల్పడటం మంచిది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్ట కాలంలో కార్యకర్తలకు అండగా నిలబడాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు సూచించారు. వివిధ ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురు వైఎస్ జగన్ వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి కష్టాలు విన్న ఆయన స్వయంగా పరిష్కరించగల వాటికి తక్షణమే స్పందించారు. వారి సమస్య పరిష్కారానికి ఏమి చెయ్యాలో పక్కనే ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి సూచించారు. ప్రభుత్వం నుంచి తమకు ఒక్క మేలు కూడా జరగలేదని వచ్చిన వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చిన వైఎస్ జగన్.. వారి పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధ పడుతున్న దివంగత వైఎస్ రాజారెడ్డి సోదరి కమలమ్మను ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. సింగిల్ విండో మాజీ ఛైర్మన్ ఈశ్వరయ్యను కూడా ఆయన నివాసంలో పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వేంపల్లె మండలం నందిపల్లిలోని శ్రీ నందీశ్వర ఆలయంలో నిర్వహించిన నూతన విగ్రహ ప్రతిష్ఠ (శ్రీ పార్వతీ దేవి సమేత మహా నందీశ్వర స్వామి), కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో వైఎస్ జగన్ పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి హోమాలు, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో స్వామి వారికి అర్చన, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం స్వీకరించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, భక్తి మార్గం ద్వారా సమాజంలో శాంతి పెంపొందుతుందని చెప్పారు. నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి, కమిటీ సభ్యులను అభినందించారు.

## లడ్డూ కల్తీపై చర్చ జరగాలంటే ఎందుకు పారిపోయారు?

దేవ దేవుడు మిమ్మల్ని క్షమించరని మండిపడ్డారు. మీ దోపిడీని దేవుడు చూస్తున్నాడని.. ఊరుకోడని హెచ్చరించారు. లడ్డూపై చర్చకు రాకుండా ఎందుకు పారిపోతున్నారని ప్రశ్నించారు.చర్చ జరిగితే హెరిటేజ్ నిజాలు బయటపడతాయనే పారిపోయారా అని అన్నారు. హెరిటేజ్-ఇందాపూర్ మధ్య సంబంధం ఉందా లేదా అని ప్రశ్నించారు. మీ దోపిడీని ఆ దేవుడు చూస్తూ ఊరుకోడు అంటూ వ్యాఖ్యానించారు. టీటీడీ చరిత్రలో ఎప్పుడైనా తొక్కిసలాట జరిగిందా అని అన్నారు. ఎప్పుడైనా తొక్కిసలాట జరిగి టీటీడీలో భక్తులు చనిపోయారా అని అడిగారు. చంద్రబాబుకు సీఎం కుర్చీపై ఉన్న శ్రద్ధ దేవుడు, దేవాలయాలపై లేదని విమర్శించారు."రాయలసీమ ఎత్తిపోతల పథకాన్నీ.. నేను చెప్తే చంద్రబాబు ఆపారని.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.. ఇది వాస్తవమా? కాదా? అని మండలిలో ప్రశ్నించాం. దీనిపై సరైన సమాధానం చెప్పడం లేద్ణు అంటూ శాసనమండలి విపక్ష నేతబొత్స సత్యనారాయణ మండిపడ్డారు. గురువారం.. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ.. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలనేదే తమ డిమాండ్ అంటూ స్పష్టం చేశారు."తెలంగాణ ముఖ్యమంత్రి చెప్పిన వ్యాఖ్యలను ఖండించలేదంటే ఆర్థిక శాఖ మంత్రి దానికి వత్తాసు పలికినట్టే.. అధికారం ఉపయోగించుకుని రాష్ట్ర ప్రజలను చంద్రబాబు మోసం చేస్తున్నారు. విలువలను తాకట్టు పెడుతున్నారు. రేవంత్ రెడ్డి చెప్పిన మాట అబద్ధం అని ఎందుకు చెప్పటం లేదు?. వ్యక్తిగత స్వార్థాలు కాదు.. రాష్ట్ర ప్రయోజనాలు మాకు ముఖ్యం.. మాకు అందరితో పరిచయాలు ఉన్నాయి.. అవి అనుబంధం వరకే. రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు సమాధానం చెప్పాల్ణి అని బొత్స నిలదీశారు."రాజమండ్రిలో కల్తీ పాలపై ప్రభుత్వం చర్చ జరపడం లేదు. చట్టాన్ని రాజ్యాంగాన్ని చేతిలోకి తీసుకుంటున్నారు. లడ్డులో జంతు కొవ్వు ఉందని చంద్రబాబు చెప్పారు.. కోర్టు వేసిన సిట్ నిగ్గు తేల్చింది. 329 రూపాయలకు హిందూపూర్ డెయిరీ ఉంటే.. ఈరోజు టీటీడీ 650 రూపాయలు కొంటుంది.. హిందూపూర్ డెయిరీకి.. హెరిటేజ్‌కి ఉన్న సంబంధం అదే. ఫస్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ అన్నారు.. ఇప్పుడు కో యూనిట్ అంటున్నారు.. డిప్యూటీ సీఎం పెద్ద పెద్ద మాటలు చెప్పారు కదా ఈరోజు ఎందుకు చర్చించలేదు.ఆ దేవదేవుడు కూడా ఇటువంటి దోపిడీలను క్షమించడు. ఈ దోపిడిని అరికట్టాలి. వైఎస్సార్ ఏడుకొండలు జీవో ఇచ్చారు. ఏడుకొండలపై ప్రజలను మభ్య పెట్టాలని చంద్రబాబు చూస్తున్నారు. 2016లో.. మజ్జిగ సైతం హెరిటేజ్‌లో కొనాలని జీవో ఇచ్చారు. చంద్రబాబు బుర్ర ఏ విధంగా పనిచేస్తుందో అనేదానికి ఇదే నిదర్శనం. మండలిలో ఎందుకు చర్చించడం లేదు.విజయవాడలో పుష్కరాల పేరు చెప్పి చంద్రబాబు ఎన్ని గుళ్లు కూల్చేశారు. శ్రీశైలంలో లాఠీఛార్జి జరిగింది.. ఎవరిని సస్పెండ్ చేశారు. మీకు దేవుడిపైన దేవాలయాల పైన నమ్మకం లేదు.. కేవలం రాజకీయాలు కుర్చీలపైనే. ప్రజలను దగా చేయడం మోసం చేయడమే మీ ఎజెండా. చంద్రబాబు ధన దాహం కోసం దేవదేవుడు ప్రసాదాన్ని సైతం అవమానించారు. దేవదేవుడు ప్రసాదంపైనే అపోహలు సృష్టించారు.చంద్రబాబు నీ వయసుకి గాని ఆ ముఖ్యమంత్రి పదవి గాని న్యాయమా ఇది.. తప్పుని ఒప్పుకోకుండా ఎన్డీబీ రిపోర్ట్ అంటూ అవాస్తవాలు మాట్లాడుతు న్నారు. చంద్రబాబు హయాంలోనే నాలుగు ట్యాంకులు పట్టుకో లేదా?. సభలో చర్చ జరిగే వరకు పట్టుబడుతూనే ఉంటాం. చంద్రబాబు మాయ మాటలు, ఊసరవెల్లి మాటలు, ధన దోపిడీ ప్రజలకు తెలిసే వరకు పోరాడతాం. మేము వాకౌట్ చేయలేదు... వారే ఛైర్మన్ దగ్గరికి వచ్చి హంగామా చేస్తున్నారు. మీ ఇష్టం వచ్చినట్లు చేయటానికి ఇది టీడీపీ ఆఫీస్ కాద్ణు అంటూ బొత్స మండిపడ్డారు.


## రాయలసీమకు ఎవరు ద్రోహం చేశారో అందరికీ తెలుసు

లేదన్న వైసీపీ నేతల విమర్శలకు ధీటుగా బదులిచ్చారు.వైఎస్సార్సీపీ హయాంలో రాయలసీమ ప్రాంతంలో ఏ ప్రాజెక్టునూ పట్టించుకోలేదని విమర్శించారు. గోరకల్లు రిజర్వాయర్ కు ఒక్క రూపాయి కూడా ఇవ్వని వైసీపీ నేతలు.. నేడు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో హంద్రీనీవాకైతే తట్ట మట్టి కూడా వేసిన పాపాన పోలేదన్నారు. ఆఖరికి మోటార్ల బిల్లులు కూడా చెల్లించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రాయలసీమను అభివృద్ధి చేసి చూపించామన్నారు. రాయలసీమకు ద్రోహం చేసిందే జగన్ అని విమర్శించారు.అనంతరం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కూటమినేతలు సమాధానం చెప్పాలని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సహా.. ఆ పార్టీ సభ్యులంతా డిమాండ్ చేశారు. దీంతో వైసీపీ - కూటమి నేతల మధ్య వాగ్యుద్ధం జరిగింది. తాను చెప్తేనే లిఫ్ట్ పనులు ఆపివేశారన్న తెలంగాణ సీఎం చేసిన వ్యాఖ్యలకు కూటమి నేతలు కట్టుబడి ఉన్నారా అని బొత్స ప్రశ్నించడంతో మండలిలో గందరగోళం నెలకొంది. వైసీపీ సభ్యుల వ్యాఖ్యలపై టీడీపీ మంత్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ ఇరిగేషన్ పై మాట్లాడే హక్కు వైసీపీకి లేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. వైసీపీ హయాంలో జేబులు నింపుకునే పనులు మాత్రమే చేసి చేతులు దులుపుకున్నారని మంత్రి నిమ్మల ఆరోపించారు. సీఎంపై చేసిన వ్యాఖ్యలకు వైసీపీ సభ్యులు క్షమాపణలు చెప్పాలని మంత్రులు డిమాండ్ చేశారు. ఇరు సభ్యుల ఆందోళనతో మండలి సమావేశాన్ని ఛైర్మన్ కొద్దిసేపు వాయిదా వేశారు.శాసనమండలిలో రాయలసీమ ఎత్తిపోతల పథకం (రాయలసీమ లిఫ్ట్) అంశంపై అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే నిలిచిపోయిన ఈ ప్రాజెక్టుపై ఇప్పుడు తమను ప్రశ్నించడం ఏంటని కూటమి ప్రభుత్వ మంత్రులు వైసీపీ సభ్యులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నాలుగేళ్ల పాటు ఆగిపోయిన పనులకు సమాధానం చెప్పకుండా, ఇప్పుడు ప్రభుత్వంపై బురద చల్లడమేంటని నిలదీశారు.ఈ సందర్భంగా మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైసీపీ తీరును తీవ్రంగా ఎండగట్టారు. "రాయలసీమ లిఫ్ట్ పనులు 2020లోనే జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలతో ఆగిపోయాయి. ఈ విషయాన్ని నాటి తెలంగాణ మంత్రి హరీశ్ రావు స్వయంగా ప్రకటించారు. అలాంటప్పుడు, నాలుగేళ్లుగా అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం ఏం చేసింది? కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయకుండా నిర్లక్ష్యం వహించింది మీ అసమర్థత కాదా? అని పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, ప్రాజెక్టులు కొట్టుకుపోవడానికి కారణమైన జగన్ రెడ్డి ఓ రాయలసీమ ద్రోహి అని వారు అభివర్ణించారు.తమ ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు. "రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో వైసీపీ ప్రభుత్వం సీమకు 1 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదు. కానీ, మేం హంద్రీనీవా పనులు పూర్తి చేసి 190 రోజుల్లోనే 44 టీఎంసీల నీటిని తరలించాం. ప్రస్తుతం రాయలసీమ ప్రాజెక్టుల్లో 366 టీఎంసీల నీటిని నిల్వ చేశాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 20 నెలల్లోనే రూ.8 వేల కోట్లు ఖర్చు చేసిందని, తాజా బడ్జెట్‌లో మరో రూ.10,014 కోట్లు కేటాయించిందని వివరించారు.

## వాళ్లు 420 కాబట్టే 320 నెయ్యి కొన్నారు

సమాధానం పూర్తయిన తర్వాత చర్చకు వైసీపీ సభ్యులు పట్టుబట్టారు. మంత్రి ప్రసంగం తర్వాత ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడేందుకు యత్నించగా.. ఆయన పైకి ఎమ్మెల్సీ ఇజ్రాయెల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన కొందరు సభ్యులు దూసుకెళ్లారు.అనంతరం సభ నుంచి బయటకు వచ్చిన సోము వీర్రాజు మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. తిరుమల లడ్డూకు నెయ్యి సరఫరాపై బాధ్యతగా ఉండాలని అన్నారు. అవసరం అయితే టాటా , రిలయన్స్ సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. వైసీపీ వాళ్లు 42 కాబట్టే.. నెయ్యిని 320కి కొన్నారంటూ సెటైర్లు వేశారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యి బహిరంగ మార్కెట్‌లో రూ.2వేల వరకు ఉంటుందని అన్నారు. లడ్డూలో వాడేది అసలు నెయ్యే కాదని కామెంట్ చేశారు. డెయిరీ సంస్థలు సరఫరా చేసే నెయ్యి అనబోరని అన్నారు. తిరుమలలోనే కాదు అన్ని ఆలయాల్లోనూ స్వచ్ఛమైన నెయ్యితతో అడ్డూ తయారు చేయాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఈరోజు రణరంగాన్ని తలపించింది. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య చెలరేగిన వివాదం చివరకు తోపులాట వరకు వెళ్లడంతో సభలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ముగిసిన తర్వాత, ఈ అంశంపై మరింత చర్చ జరపాలని వైసీపీ సభ్యులు పట్టుబట్టడంతో గందరగోళం మొదలైంది. అయితే, మంత్రి వివరణ పూర్తయిందని స్పష్టం చేసిన మండలి ఛైర్మన్ మోషేనురాజు... తదుపరి ప్రశ్నకు అవకాశం కల్పించారు. ఈ తరుణంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడేందుకు ప్రయత్నించగా... వైసీపీ సభ్యులు అడ్డుకున్నారు.తమ నిరసన కొనసాగుతుండగానే సోము వీర్రాజుకు మైక్ ఎలా ఇస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయెల్ తదితరులు ఒక్కసారిగా వీర్రాజు సీటు వైపు దూసుకెళ్లారు. కేవలం వాగ్వాదానికే పరిమితం కాకుండా, ఆయనపై దాడికి యత్నించడంతో సభలో కలకలం రేగింది. పరిస్థితి విషమిస్తు ఉండటంతో అప్రమత్తమైన మంత్రులు అనిత, గొట్టిపాటి రవికుమార్ వెంటనే సోము వీర్రాజుకు అండగా నిలబడి, వైసీపీ సభ్యులను అడ్డుకున్నారు. ఇరుపక్షాల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరగడం, సభ్యులు ఒకరిపై ఒకరు దూసుకురావడంతో సభ నియంత్రణ తప్పింది. ఈ క్రమంలో పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో ఛైర్మన్ మోషేనురాజు సభను రేపటికి వాయిదా వేశారు.ముందుగా లంగర్ హౌస్‌లోని గాంధీ విగ్రహానికి నివాళి అర్పించి అనంతరం అత్తాపూర్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి బాధితులతో మాట్లాడారు. అనంతరం బండ్లగూడ జాగిర్ పరిధిలోని మధు పార్కు రిడ్జ్ అపార్ట్‌మెంట్లో నివాస్థితులతో సమావేశం అయ్యారు.అనంతరం హైదర్ షా కోట్ కాలనీలో స్థానికులతో సమావేశమై మాట్లాడారు మూసీ ప్రాజెక్టు పేరుతో ఇళ్లను కూల్చివేయాలని యత్నిస్తే బీజేపీ ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకుంటుందని హెచ్చరించారు. మూసినది శుద్ధి కోసం ట్రీట్ మెంట్ ప్లాంట్లు, సివరేజ్ ప్లాంట్లు నిర్మించడం ద్వారా నిజమైన అభివృ ద్ధి సాధ్యమని, కానీ వాటిని పక్కన పెట్టి ప్రజల ఇళ్లపై గడ్డపార వేయడం సరైంది కాదన్నారు.మూసీ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో రామచందర్ రావు ధ్వజమెత్తారు.

# వధూవరులను ఆశీర్వదించిన క్యామ



**హైదరాబాద్ ఫిబ్రవరి 26. (అఖండభూమి న్యూస్):** బిజెపి అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ జోష్నా ల కుమారుడు హరిహర వివాహం పూజితతో జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేశం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# కుల దురహంకార దాడులను వ్యతిరేకించండి

ఘటనకు బాధ్యులైన నిందితులను కఠినంగా శిక్షించాలి....

సిపిఎం మండల కార్యదర్శి వెంకట నర్సు....




**మోత్కూర్ ఫిబ్రవరి 26. (అఖండభూమి న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా తాండూర్ మండలంలోని కుమ్మెర గ్రామంలో నిర్వహించిన మల్లన్న జాతర లో కుల వివక్ష కారణంగా రజక సామాజిక వర్గంపై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు కోరారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడిచిన దేశంలో నేటికీ ఎక్కువ, తక్కువ కులాలంటూ, వివక్ష కొనసాగడం అత్యంత దుర్మార్గమని ఆయన అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా తాండూర్ మండలంలోని కుమ్మెర గ్రామంలో మల్లన్న గుడిలోకి టికెట్ లేకుండా ప్రవేశించారనే కారణంతో రజక సామాజిక వర్గానికి చెందిన వారిపై కుల దురహంకారులు దాడి చేసి, రెండు నెలల పసిపాప ప్రాణాలు కోల్పోవడానికి కారణమైన నిందితులను వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దళితులు, బీసీలు, వెనకబడిన వర్గాలపై జరుగుతున్న దాడులు ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఘటనలను అన్ని వర్గాలు ఖండిస్తున్నప్పటికీ నేతికి ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు.

# కొలువుతీరిన మున్సిపల్ నూతన పాలకవర్గం






**ఆలేరు ఫిబ్రవరి 26. (అఖండభూమి న్యూస్):** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించిన మున్సిపల్ పాలకవర్గం గురువారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ చైర్మన్గా బీజని బాలమణి భాస్కర్, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ గా గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, వైస్ చైర్మన్ గా బరిగే రమ్య రామచందర్, భువనగిరి మున్సిపల్ చైర్మన్గా తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ తోపాటు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పాలకవర్గం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు సాగరంగా ఆహ్వాన పలికి పదవీ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పట్టణాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# నూతన కలెక్టర్గా అనురాగ్ జయంతి





**భువనగిరి ఫిబ్రవరి 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్గా 2015 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి అనురాగ జయంతి నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం చేపట్టిన బదిలీలలు భాగంగా ఆయనను జిల్లా కలెక్టర్గా నియమించింది. గతంలో ఈయన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ గా విధులు నిర్వహించారు. ఇప్పటి వరకు ఇక్కడ జిల్లా కలెక్టర్గా బాధ్యతలు నిర్వహించిన హనుమంతరావు దేవదాయ శాఖ డైరెక్టర్ గా నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ తనకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# ఉచిత పశు వైద్య శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలి

మండల పశువైద్యాధికారికి డాక్టర్ నరేష్



**కోయిలకొండ ఫిబ్రవరి 26. అఖండ భూమి న్యూస్ :**కోయిలకొండ మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ అన్నారు. గురువారం మండలంలోని సంగనోని పల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ ఉపసర్పంచ్ గంగపురి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో పశువులకు ప్రజల వ్యాధుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో కృత్రిమ గర్భధారణ చేసిన పశు వులకు చూడి పరీక్షలు నిర్వహించారు. పశువులకు వైద్య చికిత్సలు నిర్వహించి ఉచిత మందులను రైతులకు పంపిణీ చేశారు. దూడలకు నట్టల నివారణ మందులను తాపడం జరిగిందని పశు వైద్య అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ భంగపట్నం పశువైద్యాధికారి జయప్రద, కొత్లాబాద్ పశు వైద్య అధికారి హర్షవర్ధన్, గోపాలమిత్ర సూపర్వైజర్ విజయ్, పశు వైద్య సిబ్బంది సతీష్, సీనియర్ గోపాలమిత్ర అశోక్, మండల గోపాల మిత్రులు బి వెంకటనారాయణ, రామకృష్ణ, రాములు, రామకృష్ణ తరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సొంత జిల్లాలో కుల దురహంకార హత్య సిగ్గుచేటు

పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు వినోద....



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 26. (అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి సొంత జిల్లాలో కుల దురహంకార హత్య జరగడం సిగ్గుచేటని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు బేజాడి వినోద అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా తాండూర్ మండలంలోని కుమ్మెర గ్రామంలో నిర్వహించిన మల్లన్న జాతరలో బీసీ సామాజిక వర్గం పై దాడి చేసి, రెండు నెలల పసికందును హత్య చేసిన అగ్రకుల అహంకారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అగ్రకుల అహంకారులకు అధికార పార్టీ అండదండలు ఉండడంతో పోలీసులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే నిందితులను అరెస్టు చేసి న్యాయ విచారణ కోసం ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పసికందులు కాళ్ళతో తన్ని, పసికందును గొంతు నులిమి చంపడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ సంఘటన సభ్య సమాజం తలదించుకునే సంఘటన అని చెప్పారు. అగ్రకుల అహంకార అంతకులను ఇప్పటివరకు అదుపులోకి తీసుకోకపోవడం పోలీసు శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. దైవ దర్శనం కోసం వచ్చిన చాకలి కుటుంబం, ప్రశాంత్ టికెట్ ఎందుకు తీసుకోవాలి, మా దగ్గర డబ్బులు లేవని, మేము బయట నుండి దర్శనం చేసుకుంటామని చెప్పిన వినకుండా దొర అహంకారంతో మహిళను, మహిళా భర్తను గదిలో బంధించి, కులం పేరుతో దూషించి, గుడ్డును బాదినట్లు బాదడం బాధాకరమని చెప్పారు. పసికందు అనే మానవత్వం లేకుండా కుల దురహంకారులు మానవత్వం లేకుండా చంపి వేయడం బాధాకరమని అన్నారు. సంఘటన జరిగి దాదాపు వారం రోజులు కావస్తున్న నేటికీ నిందితులను అరెస్టు చేయకుండా అక్కడి ఎమ్మెల్యే మద్దతు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజల ఓట్లతో గెలిచి, ప్రజలకు జరుగుతున్న అవమానాలను, అన్యాయాలను రూపుమాపాల్సిన ఎమ్మెల్యే ఒక సామాజిక వర్గానికి మద్దతు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే నిందితులను అరెస్టు చేసే, న్యావిచారణ వేగంగా జరిపించేందుకు ఫాస్ట్ ట్రాక్ పోర్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి, చిన్నారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. లేకుంటే రాష్ట్రంలోని అన్ని మహిళా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# అన్నారెడ్డి పల్లిలో వేలాడుతున్న వైర్లకు చెక్!

ప్రజా బాటలో గ్రామానికి 25 కిలోవోల్ట్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు

**మహమ్మదాబాద్. ఫిబ్రవరి 26 అఖండ భూమి న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని అన్నారెడ్డి పల్లి గ్రామంలో సంవత్సరాలుగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యలకు ఎట్టకేలకు పరిష్కార దిశగా అడుగులు పడుతున్నాయి. పాతబడిన విద్యుత్ స్తంభాలు, నేలమీదికి వాలిపోయిన వైర్లు రైతులకు, గ్రామస్తులకు ప్రాణహాని కలిగించే స్థితికి చేరుకున్నాయి. వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా బాట కార్యక్రమం భాగంగా రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు జిల్లా విద్యుత్ అధికారి భీమా నాయక్ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించి, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పాత స్తంభాలను వెంటనే తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని, వేలాడుతున్న వైర్లను మార్చి సురక్షితంగా బిగించాలని అధికారులకు సూచించారు. గ్రామంలో విద్యుత్ లోడును దృష్టిలో ఉంచుకుని 25 కిలోవోల్ట్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసి త్వరలోనే ఏర్పాటు చేయాలని అసిస్టెంట్ ఇంజనీర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైతులు పంటకాలంలో విద్యుత్ అంతరాయాల వల్ల తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారని, ఇకపై ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులు హామీ ఇచ్చారు. గ్రామంలో విద్యుత్ సరఫరా స్థిరంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ, గ్రామ సర్పంచ్ కాట్రావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ లోక్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాట్రావత్ మోహన్, రైతు సోదరులు, వార్డు సభ్యులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ప్రజా బాట లక్ష్యమని నాయకులు



పేర్కొన్నారు. అన్నారెడ్డి పల్లిలో చేపట్టిన చర్యలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

# రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

ప్రతి పోలీస్ స్టేషన్‌లో విలేజ్ హిస్టరీ షీట్స్ అప్డేట్ చేయాలి

నైట్ బీట్ ౘ పెట్రోలింగ్ విధుల్లో నాణ్యత పెంచాలి

చట్ట ఉల్లంఘనలపై కఠిన చర్యలు -- ఎన్‌ఫోర్స్‌మెంట్ వేగవంతం చేయాలి

నెలవారీ నేర సమీక్ష సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేసిన మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి








**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం జిల్లా ఎస్పీ డి.జానకి ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని సర్కిల్స్, పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల స్థితిగతులు, పెండింగ్ కేసుల పరిష్కారం, దర్యాప్తులో నాణ్యత, నేరాల నియంత్రణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండేలా దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్షపడే విధంగా చట్టపరమైన బలమైన ఆధారాలు సమర్పించాలని సూచించారు. బాధితులకు న్యాయం అందేలా త్వరితగతిన కేసులను పూర్తి చేయాలని ఆదేశించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఆధునిక సాంకేతికతను వినియోగించి నేరాలను చేధించాలని సూచించారు.అన్ని పోలీస్ స్టేషన్లలో విలేజ్ హిస్టరీ షీట్స్‌ను అప్డేట్ చేయాలని, గ్రామాల వారీగా నేర చరిత్రపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి స్థానిక సమస్యలను తెలుసుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నైట్ బీట్ మరియు పెట్రోలింగ్ విధులను మరింత సమగ్రంగా నిర్వహించాలని, సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేసేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి, దొంగిలించిన సొత్తును బాధితులకు తిరిగి అందించాలన్నారు. చట్ట ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని స్పష్టం చేశారు. అంతేకాకుండా సిబ్బంది సమస్యలను సమయానికి పరిష్కరించేందుకు ఎస్ఐలు సరైన విధంగా ఎండార్స్ చేసి ఉన్నతాధికారులకు పంపాలని సూచించారు. ఇటీవల నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తిచేసినందుకు జిల్లా పోలీస్ అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్.బి రత్నం, డీఎస్పీలు, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి సీఐలు, అప్పయ్య, అయిజుద్దీన్, కమలాకర్, రామకృష్ణ, ఆర్ఐలు, కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్రమఠం.వెంకటరెడ్డి మృతికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి సంతాపం.!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** కొత్తపల్లి మండలం ఎర్రమఠం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి ముఖ్య అనుచరుడు కొండ కింద వెంకటరెడ్డి క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతూ గురువారం ఉదయం కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో మరణించారు.విషయం తెలుసుకున్న వెంటనే మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో వెంకట రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యాన్ని కల్పించారు.


# "బీ జె యం యస్ ప్రెసిడెంట్ గా బూదాల చిన్నయ్య ఎన్నిక..."



**పుల్లల చెరువు ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** బీ జె యం యస్, యర్రగొండపాలెం నియోజక వర్గపు ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. నేషనల్ డైరెక్టర్ షేక్ సిద్దాంబి, బూదాల చిన్నయ్య ను యర్రగొండ పాలెం నియోజకవర్గం ప్రెసిడెంట్ గా అధికారికంగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో చిన్నయ్య మాట్లాడుతూ.. నాపై నమ్మకము ఉంచి ఈ బాధ్యతను నాకు అప్పవించిన నేషనల్ డైరెక్టర్ షేక్ సిద్దాంబి కి నా హృదయ పూర్వకమైన నమస్కారములు. నాకు అప్పగించిన ఈ పదవి ని బాధ్యతగా నిర్వర్తిస్తాను అని అన్నారు. బూదాల చిన్నయ్య నియోజక వర్గపు ప్రెసిడెంట్ గా ఎన్నికైనందుకు నియోజక వర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైస్ ప్రెసిడెంట్ దర్శనం యోబు తదితరులు పాల్గొన్నారు...

# నేడు నాతవరంలో శెట్టివారు వనమల బాబులు పండగలు పండగలు

కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో శెట్టి వారి వనములో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అడవి రాజులు బాబు పండగను శుక్రవారం ఘనంగా నిర్వహించడానికి కమిటీ సభ్యులు నిర్ణయించినందున పండగ ఏర్పాట్లు గత మూడు రోజులుగా విద్యుత్ కాంతులతో ముగ్గులతో అలరింపజేసే విధంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది భక్తుల సౌకర్యార్థం కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు ముందుగా చేశారు స్వామివారికి శుక్రవారం వేపూజ నుండి పూజలు అభిషేకములు నిర్వహించి భక్తుల దర్శనార్థం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం రాజులు బాబు వనములోకి భక్తులు సంబరం ఏర్పాటు చేసి చిడతలు , హరిభజనులు కోలాటములు జనరంజికమైన పౌరాణిక వేషధారణలతో సంబరంలో పాల్గొని రాజులు బాబు వనం ప్రాంగణంలో రాత్రికి భక్తులు తిలకించే విధంగా ప్రోగ్రాములు ఏర్పాటు చేసి అనంతరం భక్తులకు ప్రసాదములు పంచి రాజుల బాబు ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు తెలిపారు

# ఎంపీపీ పర్వత రాజబాబును పరామర్శించిన మురళీ కృష్ణంరాజు







**శంఖవరం, ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** మాతృవియోగంతో బాధపడుతున్న శంఖవరం మండల పరిషత్ అధ్యక్షుడు పర్వత రాజబాబును ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ నాయకుడు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలికుడు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు గురువారం శంకవరంలోని ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల పర్వత రాజబాబు తల్లి సీతారత్నం మృతి చెందిన విషయం తెలిసిందే. సీతారత్నం చిత్రపటానికి మురళీకృష్ణంరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. పర్వత రాజబాబు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మురళీకృష్ణంరాజు మాజీ ఎమ్మెల్యే పర్వత బాపనమ్మను మర్యాదపూర్వకంగా కలిసి యోగ,క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, ఆచంట వెంకటేశ్వరరావు, పడాల దొంగబాబు, తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 27 - 02 - 2026

# కార్యకర్తలు శ్రేయసే -జనసేన పార్టీష శ్రేయస్సు

**అట్టహాసంగా ప్రారంభమైన**

**జనసేన సభ్యత్వ నమోదు**

**జనసేన పార్టీ మండల నాయకులు గూడెం లక్ష్మణ్**

**సాగిన బుజ్జిబాబు**





కార్యకర్త శ్రేయస్సు జనసేన పార్టీ శ్రేయస్సు అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ముఖ్య ఉద్దేశమని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గూడెం లక్ష్మణ్ గౌరవ అధ్యక్షుడు సాగిన బుచ్చిబాబు అభిప్రాయపడ్డారు. గురువారం మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదును జనసేన పార్టీ ఇన్చార్జ్ రాష్ట్ర జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరి గంగులయ్య ఆదేశాల మేరకు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రియాశీలక సభ్యత్వ నమోదుకు ఉద్యమి సాధక ప్రదాత అని నామకరణం చేయడం జరిగిందన్నారు. సభ్యత్వం నుండి కార్యకర్తలు నాయకత్వం దిశగా నడిపించేలా జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు గతంలో 500 ఉండేదని దానిని 400కు మార్చడం జరిగిందన్నారు సభ్యత్వ నమోదు తీసుకున్న వ్యక్తికి పార్టీలో గుర్తింపు అన్ని కార్యక్రమాల్లో ప్రాధాన్యత పార్టీ కమిటీ లో బాధ్యతలు ముఖ్యంగా సభ్యత్వం ఉన్న వారికే నాయకత్వ బాధ్యతలు అప్పగించడం జరుగుతుందన్నారు అలాగే ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా సౌకర్యం కల్పించబడుతుందని నాయకత్వం ట్రైనింగు ద్వారా నాయకులుగా ఎదిగే అవకాశం ఏర్పడుతుందన్నారు ప్రమాదవశాస్తూ గాయాల పాలైన వ్యక్తులకు హాస్పటల్ ఖర్చుల నిమిత్తం 30 వేల నుండి 70 వేల వరకు హాస్పటల్ ఖర్చులు కు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మండలంలో ఉద్యమి సభ్యత్వాలు నమోదుకు వివిధ పంచాయతీల నుండి 13 మందిని ఉద్యమి ప్రదాతలను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మహిళా అధ్యక్షురాలు సిగ్గే బావని సాయి జయంతి ఉపాధ్యక్షుడు రాజేష్ మండల ఆర్గనైజర్ పీతా సుధీర్ కోటం నాగేంద్రబాబు రాఘవ రాజు బంగారు బాబు తదితరులు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొణిదేల గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి తిరుణాల సందడి..!!

# భక్తులతో కళకళలాడుతున్న గ్రామం..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లాలోని నందికొట్కూరు మండలం పరిధిలోని కొణిదేల గ్రామంలో వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి తిరుణాల మహోత్సవాలు గురువారం నుంచి వైభవంగా ప్రారంభమై భక్తి వాతావరణాన్ని నెలకొల్పాయి. భక్తుల కోర్కెలు తీర్చే దైవంగా పేరుగాంచిన స్వామి వారి ఉత్సవాలను ప్రతి సంవత్సరం పాల్గుణ మాస శుద్ధ దశమి నుంచి గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఉత్సవాల తొలి రోజు అక్షతారోహణం, దేవుని తలంబ్రాల కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గజారోహణం, స్వామివారి కళ్యాణోత్సవం, ప్రభోత్సవం వంటి పలు ప్రత్యేక పూజలు జరగనున్నాయి. మార్చి 1న సాయంత్రం స్వామి అమ్మవార్ల రథోత్సవం మంగళ వాయిద్యాల మధ్య భక్తుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. అలాగే పారువేట ఉత్సవం, పూర్ణాహుతి, వసంతోత్సవం కార్యక్రమాలతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించగా, పరిసర గ్రామాలైన నాగటూరు, మల్యాల, మద్దిగట్ల, ముచ్చుమర్రి, పగిడ్యాల, నెహ్రూనగర్ తదితర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. భక్తుల కోసం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తిరుణాల సందర్భంగా గుండు పందేలు, ఎద్దుల బండ పందేలు, పొట్టేళ్ల పందేలు వంటి సాంప్రదాయ పోటీలు నిర్వహించనుండటం విశేషం. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ తో కూటమి ప్రభుత్వంలో పేద, మధ్యతరగతి వర్గాలకు భరోసా

**ఆలమూరులో చెక్కులు పంపిణీ చేసిన యువ నాయకులు బండారు సంజీవ్.**



**ఆలమూరు, ఫిబ్రవరి 26(అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుందని యువ నాయకులు బండారు సంజీవ్ అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ అనేది అందని ద్రాక్షగా ఉండేదని గుర్తు చేశారు. నియోజకవర్గంలో అర్హులందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందడానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాల్లో ముందు ఎన్నడూ లేనంతగా రహదారులు అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆలమూరు మండలానికి చెందిన మొత్తం 33 మందికి రూ.15,15,748ల విలువైన చెక్కులను ఆయన అందజేశారు. ఇందులో 32 రీయంబర్స్మెంట్ చెక్కులు కాగా ఒక ఎల్వోసి ఉంది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏ.పీ మంత్రి వర్యులు నారా.లోకేష్ ఇచ్చిన ఆత్మీయ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త.జయసూర్య..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి వర్యులు నారా.లోకేష్ ఉండవల్లి నివాసంలో కృష్ణానది తీరాన నిర్వహించిన ఆత్మీయ విందు సమావేశం ఉత్సాహభరితంగా సాగింది. కృష్ణా నదీజలాల వినియోగ ప్రాంతాలైన నంద్యాల, ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు కుటుంబ సభ్యులతో కలిసి హాజరై సందడి చేశారు. అందరినీ ఆత్మీయంగా పలకరించిన నారా.లోకేష్ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నంద్యాల ప్రజాప్రతినిధులు విల్లు-బాణాలను కానుకగా అందించగా, నారా. లోకేష్ సరదాగా విల్లు ఎక్కుపెట్టి ఆకట్టుకున్నారు. కుటుంబాలతో కలిసి ఫోటోలు దిగుతూ స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పారు. మహిళలకు మంగళగిరి పట్టుచీరలు అందజేసి సత్కరించారు. ఈ ఆత్మీయ సమావేశానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మరియు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ఎమ్మెల్యేలు మంత్రులు హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు సమర్పించిన గ్రీవెన్స్ స్టేటస్ రిపోర్టులను పరిశీలించి సంబంధిత వారికి అందజేశారు. ఆత్మీయ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు నారా.లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ ఆర్ ఫౌండేషన్ సేవలను ప్రశంసించిన జిల్లా కలెక్టర్

**- సీఎం కప్ విజేతలకు అభినందనలు**

**- కామారెడ్డి కలెక్టరేట్‌లో అభినందన కార్యక్రమం**






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లాలో సేవా కార్యక్రమాలతో ముందంజలో ఉన్న ఎస్ ఆర్ ఫౌండేషన్ సేవలను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. గురువారం కామారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలైన బిబిపేట మండల కరాటే విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో మెరిసిన కరాటే విద్యార్థులు డాకూరి రోహిత్, మైనస్ 63 కేజీల విభాగంలో బ్రౌన్స్ పతకం, చిట్టబోయిన వంశీ , సిల్వర్ పతకం సాధించిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లాభాపేక్ష లేకుండా విద్యార్థుల అభివృద్ధికి, క్రీడలకు, సామాజిక సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఎస్ ఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామానికి మాత్రమే పరిమితం కాకుండా ఇతర ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలనీ, పేదలకు మరింతగా సేవలు అందిస్తూ, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలన్నారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే విధంగా ఫౌండేషన్ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విట్టర్, జనగామ గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, బిబిపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కప్పరా రవీందర్ రెడ్డి, మాందాపూర్ సర్పంచ్ హరీష్, కుమ్మరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం, కమనియం

**స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల....**







**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 26.(అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి వేద మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల మధ్య, ముక్కోటి దేవతల సాక్షిగా లోక కళ్యాణార్థం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై స్వామివారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్, అదనపు కలెక్టర్ భాస్కరరావు, మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ దంపతులు తదితరులు హాజరయ్యారు. కళ్యాణ తంతు విశ్వక్సేనుడి పూజతో ప్రారంభమై, తలపై జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాలుగా కొనసాగాయి. లోకకళ్యాణార్థం స్వామి వారు అమ్మవారి మెడలో మాంగల్య ధారణ చేశారు. కనుల పండువగా జరిగిన ఈ బ్రహ్మోత్సవ కళ్యాణంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. టెలివిజన్లలో ప్రత్యక్ష ప్రసారాల ద్వారా కోట్లాదిమంది భక్తులు వీక్షించారు.....

# కౌన్సిలర్లను సన్మానించిన గొంగిడి





**ఆలేరు ఫిబ్రవరి 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీకి బిఆర్ఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్ల ఎన్నికైన వారిని గురువారం నాడు ఆలేరు పట్టణ కేంద్రంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్స్ లో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ లకు పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మానసభ కార్యక్రమానికి మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కౌన్సిలర్ లను సన్మానించిన అనంతరం మాట్లాడుతూ పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బేతి రాములు, సీనియర్ నాయకులు కొలుపుల హరినాథ్, మథాని ఫిలిప్, గ్యాధపాక నాగరాజు, కూతాటి అంజన్ కుమార్ , బెదరకోట దుర్గేశ్, బీజనీ మధు, సరాబ్ సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభలో ముఖ్యమంత్రిని నిలదీసిన భార్య



**షిల్లాంగ్ ఫిబ్రవరి 26. (అఖండభూమి న్యూస్):** మేఘాలయ శాసనసభలో బుధవారం నాడు ఆసక్తికర సన్నివేశం జరిగింది. మూడేళ్ల క్రితం మంత్రివర్గం ఆమోదించిన కీలక విద్య ప్రాజెక్టులలో జాప్యంపై ఎన్సీపీ ఎమ్మెల్యే మహతాబ్ చంది సంగ్మా మాట్లాడుతూ ముఖ్య మంత్రి కన్రాడ్ కే సంగ్మా ను నిలదీశారు. ఈ సంఘటనలో విశేషం ఏమిటి అంటే వీరిద్దరూ భార్యాభర్తలు కావడం అయినప్పటికీ ప్రజా సమస్యలపై భర్తను నిర్మోహమాటంగా నిలదీసిన ఆమె ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటున్నారు. ముందుగా వెటర్నరీ కాలేజీ ఏర్పాటు ప్రతిపాదన ఏమయింది అని నిలదీశారు. ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని నిలదీశారు....

# అయ్యంబోట్లపల్లిలో 'పిఎం మన్ కి బాత్ లో మాదాల సూర్యనారాయణ



**ఎర్రగొండపాలెం, ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని అయ్యంబొట్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు నిర్వహించిన 'ప్రధానమంత్రి మన్ కీ బాత్'మనసులో మాట కార్యక్రమంలో యర్రగొండపాలెం బిజెపి మండల అధ్యక్షులు మాదాల సూర్యనారాయణ పాల్గొన్నారు. ప్రతి చివరి ఆదివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో విద్యార్థులు లైవ్ క్విజ్ లో పాల్గొని సమాధానం ఇచ్చిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని విద్యార్థులకు వివరించారు. మరియుపాఠశాలలో మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం అందుతుందా లేదా, పిల్లలకు సరిపడా భోజనం పెడుతున్నారా లేదా అని పిల్లలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

# స్నేహ బంధం బలోపేతమే మంత్రి నారా.లోకేష్ విందు..!

**నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి..!!**



**నందికొట్కూరు ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** ఉరుకు పరుగుల రాజకీయ జీవితంలో కొంత ప్రశాంతత, కుటుంబాల ఆత్మీయ కలయిక, పలకరింపు, స్నేహబంధం బలోపేతమే టీ.డీ.పీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా.లోకేష్ ఆత్మీయ విందు అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి.శబరి గురువారం అన్నారు. నంద్యాల జిల్లా ఉమ్మడి ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల కుటుంబ సభ్యులకు అమరావతిలో బుధవారం రాత్రి మంత్రి నారా.లోకేష్ ఆత్మీయ విందు ఇచ్చారు. ఈ ఆత్మీయ విందులో నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి, ఆమె భర్త డాక్టర్.శివ చరణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి మాట్లాడుతూ మంత్రి నారా.లోకేష్ విందులో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా, కుటుంబాల మధ్య స్నేహబంధాన్ని బలపరిచేలా, స్నేహం--సహకారం--సాన్నిహిత్యానికి ప్రతీకగా నిలిచిన ఈ విందు సమావేశం మాకు మరింత ప్రోత్సాహం ఇచ్చిందని, నాయకత్వం అంటే కేవలం సభలు, సమావేశాలు మాత్రమే కాదు, మనుషుల మధ్య బంధం, అనుబంధాలను పెంచే మనసు కూడా అని, అలాంటి ఆత్మీయతను చూపించిన మంత్రి నారా.లోకేష్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాం అని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి అన్నారు.

# క్రీడలతోనే ప్రజల ఆరోగ్యం, సంతోషం రెట్టింపు : ప్రత్తిపాటి

**క్రీడాస్ఫూర్తి పెంచేందుకే ముఖ్యమంత్రి ప్రజాప్రతినిధులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారు**

**ప్రజలు, ముఖ్యంగా యువతలో క్రీడలపట్ల ఆసక్తి పెంచేందుకే ప్రజాప్రతినిధులకు ఆటల పోటీలు.**

**ఏపీ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా సరదాగా వాలీబాల్ ఆడిన మాజీమంత్రి**





**చిలకలూరిపేట ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** ప్రజలకు క్రీడల్లో ఆసక్తి పెంచి, వారి ఆరోగ్యం, సంతోషాన్ని రెట్టింపు చేయాలన్న సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాప్రతినిధులకు ప్రత్యేకంగా క్రీడాపోటీలు నిర్వహించాలనే ఆలోచన చేశారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ -లో మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నిర్వహిస్తున్న క్రీడల్లో భాగంగా రెండోరోజు ఆయన నరసరావుపేట శాసనసభ్యులు అరవిందబాబుతో జట్టుకట్టి, నక్కాఆనంద్ బాబు, పితాని సత్యనారాయణతో టీమ్ తో సరదాగా వాలీబాల్ ఆడారు. ఆట ముగిసిన అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. ఆనందాల మూడ్ లో ఉంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యం... కూటమిప్రభుత్వం ప్రజాసంతోషానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల్ని ఎల్లప్పుడూ ఆనందాల మూడ్ లో ఉంచాలన్న లక్ష్యంతోనే పాలకులు రాష్ట్రవ్యాప్తంగా కొండవీడు తరహా ఉత్సవాలను, కోటప్పకొండ వంటి తిరునాళ్లను ఘనంగా నిర్వహిస్తున్నారని ప్రత్తిపాటి వివరించారు. రాష్ట్రాన్ని హ్యాపీ మోడ్ లో ఉంచేందుకు ప్రజాప్రతినిధుల్ని ప్రభుత్వం ఆటల్లో భాగస్వాములను చేసిందన్నారు. క్రీడల్లో యువతలో ఆసక్తిపెంచాలన్న ఉద్దేశం కూడా దీనిలో భాగమన్నారు. ప్రజలు సాంకేతిక పరిజ్ఞానం నుంచి ఉపశమనం పొందాలంటే ఈ తరహా క్రీడలే ప్రధాన మార్గమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

# దోమకొండలో ప్రధాన డ్రైనేజీ లో చెత్తపై పనులను ప్రారంభించిన సర్పంచ్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ప్రధాన మురికి డ్రైనేజ్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి శివరాం మందిర్ గ్రామ శివారు వరకు ఉన్నా డ్రైనేజీ ప్రధాన మురికి కాలువ పై చెత్తను గురువారం సర్పంచ్ ఐరేని నరసయ్య సహకారంతో సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, గోసానిపల్లి నర్సింలు, పున్నా రాములు అబ్రబోయిన రాజేందర్, అబ్రబోయిన రాజు, కొండ అంజయ్య, పులేబోయిన శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ప్రధాన మురికి కాలువలు జెసిబి శుభ్రం చేయించాలి...**


కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని ప్రధాన డ్రైనేజీ కాలువలు జెసిబి లేదా అధిక కూలీలను పెట్టి శుభ్రం చేయించాలని కాలనీవాసులు గురువారం కోరారు. బస్టాండ్ నుండి శివరాం మంది రోడ్ సమీపంలోని ప్రధాన మురికి కాలువ కేవలం ప్లాస్టిక్ తొలగించారని లోపల ఉన్న మురికిని శుభ్రం చేయలేదని ఆరోపించారు.

**దోపకొండ సర్పంచ్ ఐరనీ నర్సయ్య వివరణ..**

దోమకొండ శివరాం మందిర్ ప్రాంతం నుండి ప్రధాన డ్రైనేజ్లో అత్యధికంగా మురికి పేరుకుపోయిన మాట నిజమేనాని దానిని జెసిబి లేదా జంగంపల్లి కూలీలను ఏర్పాటు చేసుకొని ప్రధాన డ్రైనేజీ కాలువను శుభ్రం చేయించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు.

# రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామివారికి వెండి ఆభరణాలు బహుకరణ





**ఆలమూరు, ఫిబ్రవరి 26(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం పెదపళ్లలో వేంచేసియున్న రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామివారికి వెండి ఆభరణాలను గ్రామానికి చెందిన బలుసు కృష్ణ కిషోర్ శశిలక్ష్మి దంపతులు బహుకరించారు. రూ. 5.20లక్షల విలువ గల 1.700కిలోల బరువు గల స్వామి వారి వక్షస్థలం, పాదాలు, జంధ్యం, స్వామి అమ్మవార్లకు నామాలను అందజేశారు. ఈ వెండి ఆభరణాలకు ఆలయ అర్చకులు పెదపూడి సత్యనారాయణ ఆచార్యులు బృందం ప్రత్యేక పూజలు, హోమాలు, సంప్రోక్షణ నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం బలుసు కృష్ణ కిషోర్ శశి లక్ష్మి అందించిన ఈ ఆభరణాలను స్వామి అమ్మవార్లకు అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వెండి ఆభరణాలను బహుకరించిన కృష్ణ కిషోర్ శశి లక్ష్మీ దంపతులను పలువురు అభినందించారు.

## మహిళ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్



**ఆలేరు ఫిబ్రవరి 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజిపేట గ్రామంలో మహిళల కోసం నూతనంగా నిర్మించనున్న భవన నిర్మాణ పనులకు గురువారం నాడు గ్రామ సర్పంచ్ కంతి మధు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి మంజూరైన పది లక్షల రూపాయలతో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. మహిళల అభివృద్ధి, సమావేశాలు, తెలంగాణ నిర్వహణకు ఈ భవనం భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజా సహకారంతో రాబోయే రోజులలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని అన్నారు. మహిళల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ భవన నిర్మాణాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులు సర్పంచ్ మదుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూడల శ్రీధర్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు కంతి బాలరాజు, క్రాంతి, బిక్షపతి, పెండ్యాల నాగరాజు, బండ శ్రీనివాస్, చిలుకు ప్రశాంత్, పుట్టల సునీత, చిలుకు నిరోషా, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలుకు నాగరాజు, మాజీ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, నాయకులు పుట్టల కిష్టయ్య, దూడల సంతోష్, శ్రీను, వేణు, చంద్రశేఖర్, మల్లేష్, వివోఏలు లలిత, ఎండి సఫియా, మహిళా సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి దందా, భూమి కబ్జాపై విచారణ ప్రారంభించిన అధికారులు





**తుర్కపల్లి ఫిబ్రవరి 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని వేల్పు పల్లి గ్రామంలో గల పెద్దమ్మ చెరువు సర్వే నెంబర్ 80 లోని సుమారు 7 ఎకరాల చెరువు శిఖం భూమిని అక్రమంగా కబ్జా చేసి, పొలాలు అచ్చు కట్టి, హద్దులు ఏర్పాటు చేసి, ఆ భూమిలోని మట్టిని అక్రమంగా అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పిన్నపు రెడ్డి నరేందర్ రెడ్డి పై తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్ గత సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన సందర్భంగా గురువారం నాడు తుర్కపల్లి ఇరిగేషన్ ఏఈఈ బిక్కు నాయక్, బాల్ నరసయ్యలు చెరువును సందర్శించి, మట్టి తవ్వకాలను పరిశీలించారు. అనంతరం స్థానికుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మట్టి అమ్మకాలు నిజమేనని నిర్ధారించినట్లు సమాచారం. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో (2023 సంవత్సరంలో) చెరువును కబ్జా చేసి, ఎఫ్టిఎల్ పరిధిలోని సుమారు 7 ఎకరాల చెరువు శిఖం భూమిని అక్రమంగా కబ్జా చేసి, హద్దులు ఏర్పాటు చేసుకొని, పొలం మడులు ఏర్పాటు చేసుకున్న విషయంపై గతంలో నరేందర్ రెడ్డిపై కేసులు నమోదు అయ్యాయని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆస్తులను దర్జాగా కబ్జా చేసి, అక్రమంగా మట్టిని అమ్ముతున్న నరేందర్ రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని గ్రామస్తులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోట సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వార్డు సభ్యులు జేరిపోతుల నరేందర్, మాజీ ఉప సర్పంచ్, ప్రస్తుత వార్డు సభ్యులు ద్యానబోయిన అచ్చయ్య, వార్డు సభ్యులు జైరిపోతుల యాదగిరి, గ్రామ పుర ప్రముఖులు గూండా ఆంజనేయులు, లింగాల యాదగిరి, రమేష్ నాయక్, గ్రామపుర ప్రముఖులు, తదితరులు, పాల్గొన్నారు.

## క్యాన్సర్ తో చికిత్స పొందుతున్న చిన్నారికి అండగా శ్రీ మహర్షి ఫౌండేషన్.



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో టైలర్ గా వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్న మండ్ల నారాయణ కుమార్తె కు మెదడు క్యాన్సర్ కావడంతో పాప చికిత్స కై గత కొన్నిరోజులుగా స్వచ్ఛందంగా దాతలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తూ మానవత్వం చాటారు. గురువారం నాడు ఆ చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం ఖర్చుల నిమిత్తం శ్రీ మహర్షి ఫౌండేషన్ వారు అండగా నిలిచి 20,000 రూపాయల నగదు గల చెక్కును హాస్పిటల్ నందు లక్ష్మీ దేవి నారాయణ దంపతులకు అందించారు. అలాగే మంచి మనసుతో దాతలు కూడా ముందుకు వచ్చి పాప చికిత్స ఖర్చులకు సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీ మహర్షి ఫౌండేషన్ సభ్యులు మండ్ల వెంకట సుబయ్య మరియు శ్రీను పాల్గొన్నారు. మండ్ల వెంకట పూర్ణిమా త్వరగా కోలుకుని పాఠశాలకు వెళ్లాలని ఆకాంక్షించారు.

## జూపాడుబంగ్లా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన..! సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ సూచనలతో జూపాడుబంగ్లా సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున ఆధ్వర్యంలో జూపాడుబంగ్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యత, బాల్యవివాహాల నివారణ, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ మరియు మహిళల, చిన్నపిల్లల భద్రతా జాగ్రత్తలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాల గురించి, ర్యాగింగ్ మరియు సామాజిక వ్యతిరేక కార్యకలాపాలు వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ చదువులపై దృష్టి పెట్టాలని, పోలీస్ అధికారులు చెప్పే భద్రతా చర్యలను పాటించాలని మరియు ఏదైనా అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాల గురించి ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. పాఠశాల అధికారులు విద్యార్థినీ, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని పాఠశాల ప్రాంగణంలో 09 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్స్, విద్యార్థినిలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా మొట్టమొదటి ఆర్డిఓ గా పెంచల ప్రభాకర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రెవిన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు, అలాగే ప్రజలు తమ సమస్యలు నేరుగా తమతో తెలియజేయవచ్చునని ఆయన సూచించారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి..!! సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణు గోపాల్..!!

**నందికొట్కూరు ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలోని బసిరెడ్డి డిగ్రీ కళాశాలలో జిల్లా యువజన సంక్షేమ శాఖ, సెట్కూరు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణు గోపాల్ యువత మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తాయని, తాత్కాలిక ఆనందాల కోసం జీవితాన్ని పణంగా పెట్టకూడదని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం ఆరోగ్యానికి మాత్రమే కాకుండా కుటుంబానికి, సమాజానికి కూడా తీవ్రమైన నష్టం కలిగిస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, సమాజం




కలిసి పనిచేస్తేనే డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించగలమని పేర్కొన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాల్లో పాల్గొని సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ మాన్సూర్, కాలేజ్ డైరెక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై దృష్టి సారించి కళాశాల ప్రాంగణాన్ని మాదక ద్రవ్యాల రహిత వాతావరణంగా తీర్చిదిద్దాలని కోరారు. జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఉపాధికారి సోమశివారెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ సరఫరా, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం అందించేందుకు టోల్ ఫ్రీ నంబర్ 1972 మరియు అత్యవసర సహాయానికి 112 ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు, సెట్కూరు సిబ్బంది పాల్గొని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.

# పట్టణంలో పారిశుద్ధ్యం క్షిణించింది మంచినీటి సమస్య పై గళమిప్పిన కౌన్సిలర్లు

### ప్రత్తిపాటికి ధన్యవాదాలు తెలిపిన అధికార ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు









**చిలకలూరిపేట ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్);** పారిశుధ్యం బాగాలేదు.. పట్టణంలో పలు ప్రాంతాలకు తాగునీరు సరఫరా కావడంలేదు.. ఇలా ప్రజా సమస్యలే ఎజెండాగా కౌన్సిల్ సభ్యులు స్పందించారు. మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో గురువారం చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత అత్యవసర సమావేశం నిర్వహించారు. పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి సూచనల మేరకు ఇటీవల మృతి చెందిన మాజీ కౌన్సిల్ సభ్యురాలు మజీరున్నీసా కు సభ సంతాపం తెలిపింది. టీడీపీ సభ్యురాలు కొత్త కుమారి, బేరింగ్ మౌలాలి తదితరులు మున్సిపాలిటీని సెలెక్షన్ గ్రేడ్‌గా మార్చటానికి కృషి చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు ధన్యవాదాలు తెలిపారు. ఎజెండా చదవడటం పూర్తి కాగానే 22వ వార్డు కౌన్సిలర్ కూనల ప్రమీల తన వార్డు పరిధిలో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందని ధ్వజమెత్తారు. తన వార్డు పరిధిలో ఎంత మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు అని ప్రశ్నించారు. మూడు బజార్లకు కలిపి ఒకే పారిశుధ్య కార్మికురాలు పనిచేస్తుందని ఆరోపించారు. పారిశుధ్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని కలగజేసుకొని పారిశుధ్య సమస్యపై పలు ఫిర్యాదులు వస్తున్నాయని, శానిటరీ ఇన్స్పెక్టర్లు సమస్యను పరిష్కరించాలని కోరారు. పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం వాడల్లో తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారని సభ దృష్టికి తెచ్చారు. వేసవి ప్రారంభం కాకుండానే ఇటువంటి సమస్య ఉందని, వేసవిలో సమస్య మరింత తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంపై డీఈఈ షేక్ అబ్దుల్ రహీం మాట్లాడుతూ పలు ప్రాంతాలలో దశాబ్దాల కాలం నాడు వేసి పైపులు శిధిలావస్థతకు చేరుకొని లీకుల సమస్య ఏర్పడుతుందని, ఒక చోట లీకు సరిచేస్తే మరో ప్రాంతంలో లీకు ఏర్పడటం వల్ల తాగునీటి సమస్య ఏర్పడుతుందని వెల్లడించారు. పలు ప్రాంతాలలో ఇంటర్‌లింకుల పని జరుగుతుందని ఈ విధంగా కూడా తాగునీటి సరఫరాలో ఇబ్బందులు కలుగుతున్నాయని వెల్లడించారు. తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. వైసీపీ కౌన్సిలర్ కోట్యానాయక్ తన వార్డు పరిధిలో కమ్యూనిటీ హాలులో మొదటి అంతస్తులో అంగన్‌వాడీ, సచివాలయ భవనాలు ఏర్పాటు చేయటానికి గిరిజన సంక్షేమ శాఖ రూ. 45 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ పనులు నిలపకుండా నిరాటంకంగా కొనసాగటానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సహకరించారని, ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. పలువురు కౌన్సిలర్లు వివిధ అంశాలను ప్రస్తావించారు. ఎజెండాలోని అన్ని అంశాలను ఆమోదిస్తున్నట్లు చైర్మన్ సభను ముగించారు.

# రాష్ట్ర సాగునీటి రంగానికి పట్టిన గ్రహణం.. గత ప్రభుత్వం : ప్రత్తిపాటి

- 200కు పైగా పనుల్ని ప్రీ క్లోజర్ చేసి, రూ.18 వేలకోట్లకు పైగా బకాయిలు పెట్టిన ఘనత గత ప్రభుత్వానిది.
- నాటి పాలకులు రైతాంగ సమస్యల్ని రాజకీయాంశంగా వాడుకుని లబ్ధి పొందారు.
- పోలవరంపై రివర్స్ టెండరింగ్ డ్రామాలాడి కేవలం 2.5 శాతం పనులతో సరిపెట్టారు
- చంద్రబాబు నాయకత్వంలోనే పోలవరం 88శాతం పూర్తైంది
- కూటమి ప్రభుత్వం సాగునీటి రంగానికి రూ.52,724 కోట్లు కేటాయించి, 20 నెలల్లో 25,948 కోట్లు ఖర్చు చేసి, వ్యవసాయరంగ పురోగతికి వేసింది
- నియోజకవర్గ సాగు.. తాగునీటి అవసరాలకు సాగర్ జలాలు అందించడంపై ప్రభుత్వం తక్షణమే దృష్టి పెట్టాలి.
- రూ.6వేల కోట్లతో చేపట్టిన వైకుంఠపురం-నకరికల్లు ప్రాజెక్టు పూర్తిపై స్పష్టత ఇవ్వాలి.
- 2018లో రూ.300కోట్లతో చేపట్టిన గుంటూరు ఛానల్ ను పొడిగిస్తే నియోజకవర్గ రైతాంగానికి మేలు జరుగుతుంది.



**చిలకలూరిపేట ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు దృఢ సంకల్పంలో భాగంగా, కూటమిప్రభుత్వం సాగునీటి రంగానికి రూ.52,724 కోట్ల నిధులు కేటాయించిందని, ఈ 20 నెలల్లోనే 25,948 కోట్లు ఖర్చుచేయడం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ప్రధాన సాగునీటి ప్రాజెక్టులతో పాటు, మధ్య.. చిన్నతరహా ప్రాజెక్టుల నిర్మాణ పనుల్ని పరుగులు పెట్టిస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం - రైతుల ప్రయోజనాలు, భారీ, మధ్య తరహా నీటి పారుదల శాఖ పరిధిలోని పథకాలకు నిధుల కేటాయింపులు అన్న అంశంపై సభలో గురువారం జరిగిన లఘుచర్చలో ప్రత్తిపాటి మాట్లాడారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరంతో పాటు, ఉత్తరాంధ్ర, రాయలసీమలోని పలు ప్రధాన ప్రాజెక్టుల పూర్తే లక్ష్యంగా ప్రభుత్వం వడివడిగా ముందుకు సాగడం రాష్ట్ర రైతాంగానికి నిజంగా ఒక వరమని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**సాగునీటి రంగంపై గతపాలకుల నిర్లక్ష్యం.. రైతులకు అష్టకష్టాలు**

రాష్ట్ర సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన గత పాలకులు, రైతుల్ని అష్టకష్టాలకు గురిచేశారని ప్రత్తిపాటి తెలిపారు. ఏపీ సాగునీటి రంగానికి పట్టిన గ్రహణం.. గత ప్రభుత్వమని, రివర్స్ టెండరింగ్ డ్రామాలాడి, పోలవరాన్ని కేవలం 2.5 శాతం మాత్రమే పూర్తిచేసిందన్నారు. డయాఫ్రమ్ వాల్ దెబ్బతినేవరకు ప్రాజెక్టు నిర్మాణాన్ని గోదారి ప్రవాహానికి వదిలేసిందన్నారు. గత పాలకుల ఉదాసీనత వల్ల సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పూర్తిగా పడకేసిందని, దాంతో ప్రజలకు సాగు, తాగునీరు, పారిశ్రామిక రంగానికి నీటి లభ్యత గగనమైపోయిందన్నారు. వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసిన ఘనులు గత పాలకులని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. కుప్పం బ్రాంచ్ కెనాలకు నీళ్లిచ్చినట్టు సినిమా సెట్టింగులు వేసి ప్రజల్ని వంచించిన ఘనులు గత పాలకులన్నారు. గత పాలకులు సాగునీటి రంగాన్ని తమ ప్రచార ఆర్భాటానికి వాడుకున్నారన్నారు.. 200కు పైగా ప్రాజెక్టుల నిర్మాణ పనుల్ని ప్రీ క్లోజర్ చేసి, రూ.18 వేలకోట్లకు పైగా బకాయిలు పెట్టిన ఘనత గత ప్రభుత్వానిదని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**చంద్రబాబు నాయకత్వంలోనే పోలవరం 88శాతం పూర్తి..**

పోలవరం నిర్మాణం చంద్రబాబు నాయకత్వంలోనే 88 శాతం పూర్తయిందని, ఇది నిజంగా చరిత్రలో నిలిచిపోయే రికార్డు అని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ప్రజల సాగు..తాగునీటి అవసరాలు తీర్చే పోలవరాన్ని వచ్చే గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం నిర్మాణపనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందనే వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. కూటమిప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, అలానే సాగునీటి కాలువల పునరుద్ధరణ పనులు చేపట్టి, నీటిపారుదల వ్యవస్థను మెరుగుపడిందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం 11,359 పనులు జరిగాయని, అందుకు గాను ప్రభుత్వం రూ.878 కోట్లు కేటాయించిందన్నారు.

**భూములకు సాగర్ జలాలు అందేలా చూడాలి.**

చిలకలూరిపేట నియోజకవర్గంలోని వంకాయలపాడు, కొండవీడు మేజర్లు, చిలకలూరిపేట పెదనందిపాడు బ్రాంచ్ కెనాల్, తుర్లపాడు మేజర్ పనులపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని ప్రత్తిపాటి విజ్ఞప్తిచేశారు. నియోజకవర్గంలోని సాగుభూముల నాగార్జున సాగర్ కుడికాలువ పరిధిలోని చివరిభూములైనందున నీటిఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. వైకుంఠపురం నుంచి నకరికల్లు వరకు కృష్ణా జలాలు అందించే ప్రాజెక్టు దివంగత కోడెల శివప్రసాదరావు స్పీకర్ గా ఉన్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారని, దానిపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ఆ ప్రాజెక్టును నల్లమల సాగర్ కు అనుసంధానిస్తామని చెబుతున్నారని, ఎలా మార్చిన డిజైన్లు మారవు కాబట్టి.. రూ. 6వేలకోట్లతో చేపట్టిన ఆ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత ఇవ్వాలని ప్రత్తిపాటి ప్రభుత్వాన్ని కోరారు. 2018లో రూ.300 కోట్లతో చేపట్టాలనుకున్న గుంటూరు ఛానల్ పనులు నేటికీ ప్రారంభం కాలేదన్నారు. ఆ ఛానల్ పనులు ప్రారంభించి, దాన్ని పొడిగిస్తే చిలకలూరిపేట నియోజకవర్గం చివరి భూములకు సమృద్ధిగా సాగు నీరు అందుతుందని, తాగునీటి సమస్య కూడా పరిష్కారమవుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు.



# 11 మంది టిఆర్ఎస్ కౌన్సిలర్లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే గంప, ముజీబ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి నియోజకవర్గ కార్యాలయంలో కామారెడ్డి మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించిన 11మంది కౌన్సిలర్లను మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు లు శాలువా మెమెంటోలతో సత్కరించారు. గురువారం కామారెడ్డి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిలర్ల అభినందన సభలో కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ 7, 12, 17, 18, 27, 28, 31, 37, 45, 46, 47 వార్డులలో విజయం సాధించిన కౌన్సిలర్లకు శాలువా, మేమేంటోలతో సత్కరించారు. ఈ మున్సిపల్ ఎన్నికలలో ఇద్దరు గెలిచిన గేరిగంటి దంపతులు ఆకర్షణగా నిలిచారు. కామారెడ్డి పట్టణంలో బిఆర్ ఎస్ పార్టీ తరఫున విజయం సాధించిన కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి అన్ని రకాలుగా అండగా ఉండాలని పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ పార్టీ పట్టణంలో బలోపేతం కావడానికి కృషి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 27 - 02 - 2026

## గండేపల్లిమాజీ జెడ్పిటిసి యర్రంశెట్టి బాబ్జి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు





**కాకినాడ జిల్లా గండేపల్లి ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం లో పలువురిని పరామర్శించిన రాష్ట్ర కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు ముందుగా గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి బాబ్జి తండ్రి యర్రంశెట్టి నారాయణరావు ఇటీవలే మరణించడంతో బాబ్జి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన అయినవిల్లి బుల్లయ్య కుమారుడు నాగేంద్ర ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మోహనరావు ఆయన వెంట తాజా మాజీ సర్పంచ్ లు శిలా మంతుల వీరబాబు, పైన్నీ వెంకటేశ్వరరావు, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల రామాంజనేయులు, తాళ్లూరువెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ దాపర్తి సీతారామయ్య , సుబ్బయ్యమ్మ పేట మాజీ సర్పంచ్ బొండా శ్రీనుబాబు, తాళ్లూరు విద్య కమిటీ చైర్మన్ జె సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చాకిరేవుపాలెంలో ఉచిత వైద్య శిబిరం

130 మందికి వైద్య సేవలు



**రౌతులపూడి ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలంలోని చాకిరేవుపాలెంలో స్వరాజ్య అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో లిన్సి ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం, కంటి శిబిరం నిర్వహించారు. పాయకరావుపేట కు చెందిన శ్రీలక్ష్మి జనరల్ హాస్పిటల్, హైమా నేత్రాలయం కు చెందిన వైద్యులు వైద్య సేవలు అందించారు. జల్దాం, మాతయ్యపేట, చాకిరేవుపాలెం, తదితర గ్రామాలకు చెందిన 130మంది గిరిజనులు ఈ శిబిరానికి విచ్చేసి వైద్య సేవలు పొందారు. వారిలో ఏడుగురికి దీర్ఘకాలికవ్యాధులు ఉన్నట్లు గుర్తించి మెరుగైన వైద్యం కోసం ఉన్నత ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా 13 మందికి కంటి ఆపరేషన్కి గుర్తించారు. వైద్య సేవలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫ్యామిలీ ఫోకస్ విలేజ్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, తక్షణ వైద్య సేవలను చేరువ చేయడం ప్రధాన ఉద్దేశ్యమని ప్రోగ్రాం మేనేజర్ వి.పూజ తెలిపారు. తమ పరిధిలోని గ్రామాల్లో భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నవతేజ, పీవో లీడర్షిప్ కే సాయి లక్ష్మి, వివో హెల్త్ ఎల్ శైలజ, పిఓ లైవ్లీ హుడ్ బి. వి. సహూర, గ్రామ పెద్ద లోవరాజు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు 10 రోజులు అల్పాహారం !



మేడికొండ రామారావు

**పుల్లల చెరువు ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం పదో తరగతి విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్అనుకున్న విధంగా పదిరోజులు విజయవంతంగా పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, మేడికొండ రామారావు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు మేడికొండ రామారావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. మేడికొండ రామారావు మాట్లాడుతూ అందరూ బాగా చదివి 100% ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని శు భాకాంక్షలు తెలిజేశారు.

## మాచవరం మండలంలో ఉపాధి హామీ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఏపీవో కోటిరెడ్డి



**మాచవరం ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు కొనసాగుతున్నాయని ఉపాధి హామీ ఎపిఓ కోటిరెడ్డి అన్నారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు మండలంలో 400 వర్కులు ప్రస్తుతం అన్ని గ్రామాల్లో జరుగుతున్నాయి అన్నారు అలాగే కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న గోకుల్ షేడ్స్ మాచవరం మండలంలో 35 మంజూరయ్యాయని వీటిలో 20 గోకులం షెడ్లు పూర్తి చేశామని మిగతావి నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరుమారుస్తూ వికసిత భారతి జి రామ్ జి పదకంగా నామకరణం చేశారన్నారు ఉపాధి హామీ పథకంలో పనులు చేయాలంటే తప్పనిసరిగా జాబ్ కార్డు కలిగి ఉండాలన్నారు ఇంటి కొరకు ఆధార్ కార్డు పోస్టల్ ఎకౌంటు తప్పనిసరి అన్నారు ప్రస్తుతం అన్ని గ్రామాల్లో ఉపాధి శ్రామికులకు ఈ కేవైసీ నిర్వహిస్తున్నారని ఇప్పటికే 9500 మందికి ఈ కేవైసీ పూర్తయిందని రెండు వేల మందికి చేయాల్సి ఉందన్నారు మునుముందు ఈ కేవైసీ చేయించుకున్న వారికి మాత్రమే ఉపాధి హామీలు పనులతో పాటు నగదు ఆయా పోస్టల్ ఎకౌంట్లో జమ చేయబడుతుంది అన్నారు బయోమెట్రిక్ ఐరిష్ ద్వారా ఈకవైసీ నమోదుచేస్తున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విష్ణు చిరంజీవి ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు పాల్గొన్నారు


## బలహీన విద్యార్థులపై దృష్టి కేంద్రికరణ.ఎంఈఓ.



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని అన్ని ప్రభుత్వ,ఎయిడెడ్ పాఠశాలలలో 10వ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన "100 రోజుల కార్యాచరణ ప్రణాళిక"ను కచ్చితంగా,సమర్థవంతంగా అమలు చేయాలని మండల విద్యాశాఖాధికారి పి.అంజనేయులు ఆదేశించారు.ఈ రోజు జి హెచ్ ఎస్ వై పాలెం తనిఖీ చేసి మాట్లాడుతూ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం సాధించడం మాత్రమే కాకుండా,ప్రతి విద్యార్థి మౌలిక అంశాల్లో పట్టు సాధించాలనే ఉద్దేశంతో ఈ ప్రణాళిక రూపొందించబడిందని తెలిపారు.ప్రతి రోజు ప్రత్యేక టైమ్ టేబుల్ ప్రకారం పాఠ్యాంశాల పునశ్చరణ,ప్రతి రోజు సబ్జెక్ట్ వారీగా మోడల్ టెస్టులు,నెలకు ఒకసారి పూర్తి స్థాయి గ్రాండ్ టెస్ట్ నిర్వహించాలని సూచించారు.ఇప్పటికే ప్రీ ఫైనల్ జరిగిందని మార్చి 2 నుంచి గ్రాండ్ టెస్టు కోసం సిద్ధం కావాలని కోరారు.బలహీన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి,రిమీడియల్ క్లాసులు నిర్వహించాలని,వారి పురోగతిని రోజువారీగా నమోదు చేయాలని హెచ్.ఎంలకు సూచించారు.ప్రతి ఉపాధ్యాయుడు తన సబ్జెక్టుకు సంబంధించిన టార్గెట్ శాతం నిర్ధారించుకుని,దానిని చేరుకునేలా కృషి చేయాలని పేర్కొన్నారు.తల్లిదండ్రులతో తరచూ సమావేశాలు నిర్వహించి,విద్యార్థుల హాజరు మరియు చదువుపై అవగాహన కల్పించాలని కోరారు.మన మండలం జిల్లాలో అగ్రస్థానంలో నిలవాలి అంటే అందరం కలిసికట్టుగా పనిచేయాలని అని ఎంఈఓ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఖాసీం, ఉపాధ్యాయులు బాదరయ్యా,బ్రహ్మయ్య,శివశంకర్ నాయక్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జానికిరామపురంలో ఘనంగా శ్రీ తలుపులమ్మతల్లి అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం

-అమ్మవారిని దర్శించుకున్న చింతకాయల పద్మావతి





**గొలుగొండ ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం జానికిరామపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ తలుపులమ్మ తల్లి అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరిగింది. ఆలయ ప్రాంగణం అంతటా భక్తి పరవశం వెల్లివిరిసింది. అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు కోలాటం ఆడి భక్తి భావాన్ని వ్యక్తపరిచారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలంటూ సంకల్పం చేశారు. మొత్తంగా జానికిరామపురం గ్రామం పండుగ వాతావరణంతో సందడి చేయగా, తలుపులమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవం భక్తులకు మరచిపోలేని అనుభూతిని అందించింది.ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు మరియు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులై పెరుగుతున్న సభ్యత్వం

గొలుగొండలో ఘనంగా నమోదు కార్యక్రమం



**గొలుగొండ ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాల పట్ల ఆకర్షితులై యువకులు, సామాన్య ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. గురువారం గొలుగొండ మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో దేశవ్యాప్త జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ భావజాలం నచ్చిన వారు పెద్ద సంఖ్యలో సభ్యులుగా నమోదు అవుతున్నారని తెలిపారు. సభ్యత్వం ద్వారా కార్యకర్తలకు భరోసా కల్పిస్తున్నామని, సభ్యత్వం పొందిన వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షల బీమా, అలాగే ప్రమాదవశాత్తు గాయపడితే రూ.50 వేల ఆర్థిక సాయం అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, జిల్లా సెక్రటరీ పంచాడ హరినాథ్, గొలుగొండ మండల అధ్యక్షులు గడ్డం దొరబాబు, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాదు బాబు పాల్గొన్నారు. అలాగే దేవి, రేగుబాల శివ, నర్సీపట్నం ఎస్సీ సెల్ అధ్యక్షులు కోన నారాయణరావు, గొలుగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, మద్దపు కామనాయుడు, మర్రా స్వామినాయుడు, ఎలిసెట్టి సాయి, కర్రీ శ్యామ్ కుమార్, నాగేశ్వరరావు సహా పెద్ద సంఖ్యలో జనసైనికులు, పార్టీ అభిమానులు కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వ నమోదు చేశారు.

## పాఠశాలల్లో విద్యా భోధన నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచండి.

ప్యానల్ ఇన్స్పెక్షన్ లో హెచ్ ఎం చిన్నాయపడాల్.




**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** మారుమూల గ్రామాల్లో పాఠశాలల్లో సైతం విద్యార్థులకు అందించే పాఠాలను నాణ్యత ప్రమాణాలు గల భోధన,విధానం అభ్యసన స్థాయి ప్యాట్యాంశాలను అవగాహన కల్పించటం ద్వారా విద్యా ను మెరుగుపరచాలని ఆర్ వి నగర్ ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊలం చిన్నయ్యపడాల్ అన్నారు. ఇక్కడ పాఠశాలలో ఆయన ప్యానల్ అధికారిగా భాధ్యతలను నిర్వహించారు. సబ్జెక్టు టీచర్ కొయ్యూరు మండలంలోని పలు పాఠశాలను సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం ఆయన పాఠశాల లో మాట్లాడుతూ భోధన విధానాన్ని, విద్యార్థుల అభ్యసన స్థాయి అంశాలపై సమీక్ష అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చల్లంగి సన్యాసిరావు, గసాడి పద్మనాభం ,కూడా దామోదరం, ఏ సింహాచలం, ఎం.చిన్నయ్యపడాల్, పి. శివప్రసాద్, రామకృష్ణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బండలాగుడు విజేత వెంకటగిరి వృషభాలు





**క్రిష్ణగిరి ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని బోయ బొంతిరాళ్ల గ్రామంలో బండలాగుడు పోటీలో కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన బి ఎల్ కే బుల్స్ శశాంక్ శ్రేయ వృషభాలు ప్రథమ స్థానంలో నిలిచాయి. గురువారం గ్రామంలో శ్రీ సుంకుల పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాల పళ్ళ బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను గ్రామ సర్పంచ్ జె. రవి మోహన్ ప్రారంభించారు. అదేవిధంగా నాటు పొట్టేళ్లు, నల్ల పొట్టేళ్ల పోరాటాలు నిర్వహించారు. నాటు పొట్టేళ్ల విజేతగా రాతన కు చెందిన సుంకులమ్మ యూత్ పొట్టేలు ప్రథమ స్థానంలో నిలిచి పదివేల రూపాయలు దక్కించుకున్నాయి. నల్ల పొట్టేళ్ల సమరంలో ముళ్ళ గుర్తి గ్రామానికి చెందిన భైరవ పొట్టేలు ప్రథమ స్థానంలో నిలిచి నాలుగువేల రూపాయలు సొంతం చేసుకున్నాయి.అనంతరం విజేతలకు గ్రామ సర్పంచ్ రవి మోహన్, ఎస్ఎండి రఫీ గ్రామ పెద్దలు బహుమతులు అందజేశారు.

## కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు, స్వాతంత్ర సమరయోధులు కామ్రేడ్ నల్లకన్ను కు ఘన నివాళి

దేవనకొండలో కామ్రేడ్.. నల్లకన్ను కు సంతాప సభ..

**దేవనకొండ ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** కమ్యూనిస్టు అగ్ర నాయకులు, తమిళనాడు గాంధీగా పిలువబడే కామ్రేడ్ ఆర్. నల్లకన్ను ఆశయ సాధనకు కృషి చేస్తామని సిపిఐ మండల కార్యదర్శి నరసరావు, పట్టణ సహాయ కార్యదర్శులు రాజశేఖర్, కృష్ణ లు తెలిపారు. గురువారం దేవనకొండ మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ నల్ల కన్ను (101) చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు స్వాతంత్ర పోరాట సమరయోధులు అయినటువంటి కామ్రేడ్ ఆర్. నల్లకన్ను గారు నిన్నటి రోజున చెన్నైలోని రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించడం జరిగిందని అన్నారు.1925 వ సంవత్సరంలో పుట్టిన నల్లకన్ను భారత దేశ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ సైన్యానికి ముచ్చమటలు పట్టించారని కొనియాడారు. ఆ తరువాత మార్క్స్ , లెనిన్ స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీలో తనను విలీనం చేసుకొని వర్గ, కుల వివక్షకు వ్యతిరేకంగానూ, ప్రజా సమస్యల మీద అలుపెరుగని పోరాటం చేసిన ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ ఆర్ నల్లకన్ను ఈరోజు తన తుది శ్వాసను విడిచారని ఆవేదన వ్యక్తంచేశారు. తమిళనాడు రాష్ట్ర



ప్రజల గుండెల్లో గాంధీగా పేరుపొందిన నల్లకన్ను లేరనే నిజాన్ని ఆ రాష్ట్ర ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని, అలాంటి నిబద్ధతగల కమ్యూనిస్టుగా తన తుది శ్వాస వరకు ఎర్రజెండా తోనే పయనమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు కందప్ప, శేఖర్,భాస్కర్, శ్రీనివాసులు, నరేష్,రామంజి తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడికి లోనవ్వకుండా పరీక్షలు రాస్తున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు

విద్యార్థులను ప్రోత్సహించిన ,ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి



**పుల్లలచెరువు అఖండ భూమి ఫిబ్రవరి 26 న్యూస్:** పుల్లలచెరువు మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులు గత నాలుగు రోజులుగా సుమారు 20 కిలోమీటర్లు దూరంలోని పుల్లలచెరువు నుంచి ఎర్రగొండపాలెం ప్రయాణం చేసి ఎర్రగొండపాలెం లోని మూడు సెంటర్లలో ఇంటర్మీడియట్ విద్యార్థులు సుమారు 53 మంది అందులో ఫస్ట్ ఇయర్ 31 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ 22 మంది విద్యార్థులు ఎర్రగొండపాలెం లోని మూడు సెంటర్లలో పరీక్షలు రాస్తున్నట్లు పుల్లలచెరువు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి తెలిపారు . కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు పుల్లలచెరువు నుంచి ఏడున్నరకి బయలుదేరి 8 గంటలకల్ల గమ్యానికి చేరుకొని ఎంతో స్పష్టంతో నిశ్శబ్దంగా పరీక్షల మీద దృష్టి పెట్టి ఎనిమిది గంటల నుంచి పరీక్షల టైం దాకా పరీక్షల హాల్ దగ్గర చదువుకుని పరీక్షల హాల్లో క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పినట్టు పరీక్ష మీద దృష్టి పెట్టి కష్టపడి కాకుండా ఇష్టపడి ఫస్ట్ ర్యాంక్ సంకల్పం గా తీసుకొని పరీక్షలు రాస్తున్నట్టు ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ తెలిపారు. పరీక్షల సెంటర్లకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫస్ట్ ర్యాంకు ముందే ఉంటామని ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు సంకల్పంతో స్పష్టం చేశారు. జిల్లాలోని మంచిర్యాంకు సాధించి పుల్లలచెరువులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీ కి ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వానికి ఉపాధ్యాయనీయులకి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తామని ఇంటర్మీడియట్ పరీక్షల లో ఫస్ట్ ర్యాంక్ సాధిస్తామని విద్యార్థులు స్పష్టం చేశారు.

## కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో అట్టహాసంగా ప్రారంభమైన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం.



**ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** రామచంద్రపురం గ్రామం జనసేన తుమ్మలపల్లి రమేష్ గారి ఆధ్వర్యంలో,సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ గారి అధ్యక్షతన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ గారు తన జనసేన పార్టీ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. అలాగే తుమ్మలపల్లి రమేష్ గారి చేతుల మీదగా గురువారం 50 మందికి సభ్యత్వం నమోదు చేయబడడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్ గారు మాట్లాడుతూ ఇది కేవలం సభ్యత్వం నమోదు మాత్రమే కాదని ఒక పేద వాడి కుటుంబాన్ని ఆదుకునే భరోసా కార్యక్రమం అన్నారు. 400 రూపాయలు మనము సభ్యత్వ నమోదు ఇస్తే దానికి పవన్ కళ్యాణ్ గారు 1600 జోడించి ఒక వ్యక్తికి ?2,000 సభ్యత్వం ఇన్సూరెన్స్ కట్టడం జరుగుతుందన్నారు. దురదృష్టవశాత్తు ఆ వ్యక్తికి ఏదైనా జరగరానిది జరిగితే.. ఈ యొక్క సభ్యత్వం ద్వారా ఆ కుటుంబాన్ని ఎంతగానో ఆదుకుంటుందన్నారు..

## యర్రగొండపాలెం,పుల్లలచెరువు తహసిల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీల పరిష్కారాలపై ఆరా



**పుల్లల చెరువు ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు గురువారం యర్రగొండపాలెం నియోజకవర్గంలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు తహసిల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీల పరిష్కారాలపై ఆరా తీశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. రెవెన్యూ సంస్థలపై వచ్చేవారిని పదేపదే తిప్పుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. అదేవిధంగా గృహ నిర్మాణ శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ అశోక్ రెడ్డి,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

